ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -210 | పేజీలు - 12 వెల - 03/- | శనివారం 8 నవంబర్ 2025

# విమెన్ క్రికెటర్ శ్రీచరణికి రూ.2.5 కోట్లు

**గ్రూప్ 1 ఉద్యోగంతోపాటు.. కడపలో ఇంటి స్థలం**

**సిఎం చంద్రబాబుతో భేటీ అయిన శ్రీచరణి, మిథాలీ**

**క్రికెటర్లను అభినందించిన సిఎం చంద్రబాబు, లోకేశ్**




అమరావతి, **నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)** వన్డే ప్రపంచకప్‌లో సత్తా చాటిన తెలుగు తేజం, మహిళా క్రికెటర్ శ్రీచరణిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. శ్రీచరణికి రూ. 2.5 కోట్ల నగదు పురస్కారాన్ని ప్రకటించింది. ఆమెకు గ్రూప్ 1 ఉద్యోగంతోపాటు.. కడపలో ఇంటి స్థలాన్ని ప్రభుత్వం ఇవ్వనుంది.ఇండియన్ ఉమెన్ క్రికెటర్ శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలి రాజ్ శుక్రవారం ఉదయం సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వారు కలిశారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఇరువురికి మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారుమిగతా 2లో...

## ప్రజలందరికీ పల్లె రోడ్ల సమాచారం

- సాస్కి నిధులతో పనులు చేపట్టాలి
- త్వరలో అందుబాటులోకి జీఆర్ఆర్ఎంఎస్
- పైలట్‌గా అడవితల్లి బాటలకు అనుసంధానం
- మార్చి నాటికి కోటి మందికి స్వమిత్వ కార్డులు
- జల్‌జీవన్, స్వమిత్వ పనులు నేనే పరిశీలిస్తా
- అధికారులతో సమీక్షలో డిప్యూటీ సీఎం పవన్



2లో.




## వందేమాతరం తరతరాలకు స్ఫూర్తిమంత్రం..

- వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ఈ సందర్భంగా స్మారక నాణెం, పోస్టల్ స్టాంపును ఆవిష్కరించిన ప్రధాని
- వందేమాతరం దేశ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని వ్యాఖ్య
- దేశవ్యాప్తంగా ఏడాది పాటు కొనసాగనున్న వేడుకలు

**ఢిల్లీ నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)**
పౌరులు తమ గళంతో వందేమాతరం పాడి పంపేందుకు డిజిటల్ పోర్టల్ ప్రారంభం భారత జాతీయ గీతం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏడాది పాటు జరిగే ఉత్సవాలను ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన వందేమాతరం స్మారక నాణెం, పోస్టల్ స్టాంపును ఆవిష్కరించారు. ఈ గీతం దేశ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉందని ప్రధాని అన్నారు.మిగతా 2లో...



# రూ.1,01,899 కోట్ల పెట్టుబడుల వెల్లువ

**ముందుకు వచ్చిన వివిధ సంస్థలు**

**రూ.5,942 కోట్లతో నెల్లూరు జిల్లాలో సౌరయూనిట్**

**పెట్టుబడులు ప్రోత్సాహక మండలి ఆమోదం**



అమరావతి, **నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)** ఎపి ముఖచిత్రం మారబోతోంది. వవిధ సంస్థలు పెద్ద ఎత్తు పెట్టుబుడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. సిఐఐ సదస్సుకు ముందే పలు సంస్థలు ఎపిలో పెట్టుబడులకు ఆమోదం తెలిపాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో రూ. 1,01,899 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర పెట్టుబడులు ప్రోత్సాహక మండలి ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 85,870 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం 12వ ఎస్ఐపీబీ సమావేశమైంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..మిగతా 2లో...

## మెగా సిటీలుగా మూడు నగరాలు...

**మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలన్న సీఎం చంద్రబాబు**

**రూ.1,01,899 కోట్ల విలువైన 26 పరిశ్రమలకు రాష్ట్ర పెట్టుబడుల బోర్డు ఆమోదం**

**ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో 85,570 మందికి ఉపాధి అవకాశాలు**

**ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో భారీ పెట్టుబడుల సదస్సు నిర్వహణకు సన్నాహాలు**




## షుగర్ వ్యాధి ఉంటే వీసా రానట్టే..

- డయబిటిస్, ఒబెసిటీ ఉన్నా వీసా తిరస్కరణ
- తాజాగా ప్రతిపాదనలు తెస్తున్న అమెరికా
- అంతర్జాతీయ మీడియా కథనాలు




వాషింగ్టన్,**నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)** అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వలసదారులపై,వారికిచ్చే వీసాలపై కఠిన నిబంధనలు అమలు చేస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో నిబంధనను తీసుకొచ్చారు. డయాబెటిస్, ఒబెసిటీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి వీసాలను తిరస్కరించాలనే కొత్త నిబంధనలను రూపొందించారు. ఈ మేరకు అమెరికా ఎంబసీలు, మిగతా 2లో...

## చేసింది చెప్పుకోలేం... అదే మన బలహీనత!

- అనంతపురం జిల్లాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన
- కల్యాణదుర్గంలో 'ఉత్తమ కార్యకర్తల సమావేశం' కార్యకర్తలకు దిశానిర్దేశం
- చేసింది చెప్పుకోకపోవడం వల్లే గతంలో ఓడిపోయామన్న లోకేశ్
- పనిచేసే కార్యకర్తలను జల్లెడబట్టి నామినేటెడ్ పదవులు ఇస్తామని వెల్లడి
- వైసీపీ శవరాజకీయాలు, ఫేక్ ప్రచారాలపై తీవ్ర విమర్శలు




2లో.




2లో.

## జనావాస ప్రాంతాల్లో వీధి కుక్కలు కనపడొద్దు!

- ఆస్పత్రులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థలు, క్రీడా ప్రాంగణాల్లో జాడ ఉండొద్దు
- 2 వారాల్లో ఆ ప్రాంతాల్లో ఫెన్సింగ్ వేయండి
- అక్కడి కుక్కల్ని స్టెరిలైజ్ చేసి షెల్టర్లకు తరలించండి
- అమలుపై సీఎసలు 3 వారాల్లో నివేదిక ఇవ్వాలి
- రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

## విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా

**ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా**

**బంద్ పెట్టి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తానంటే ఎలా**

**విద్యార్థుల అకడమిక్ ఇయర్ లాస్‌కు ఎవరు బాధ్యులు**

**ప్రైవేట్ విద్యాసంస్థల తీరుపై సిఎం రేవంత్ ఘాటు హెచ్చరికలు**



హైదరాబాద్,**నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్) :** ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తమాషా చేస్తే తాటతీస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు.మిగతా 2లో...

# విమెన్ క్రికెటర్ శ్రీచరణికి రూ.2.5 కోట్లు.

(మొదటి పేజీ తరువాయి)

ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ గెలుచుకున్నందుకు శ్రీచరణిని సీఎం, మంత్రి అభినందించారు. ఆపై శ్రీచరణి, మిథాలితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీచరణి పంచుకున్నారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళలు సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి కొనియాడారు. ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ టీమ్ విన్నర్ శ్రీచరణికి ఘన స్వాగతం లభించింది. శ్రీచరణికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం ఎంపీలు, మంత్రులు, శాప్ ఛైర్మన్ కలిసి శ్రీచరణి, మిథాలి రాజ్‌ను వెంటపెట్టుకుని సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. అయితే గన్నవరం నుంచి బెంజ్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని ఏసీఏ మొదట భావించింది. ముఖ్యమంత్రితో భేటీ నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీని రద్దు చేశారు. చంద్రబాబును కలిసిన తర్వాత మంగళగిరిలోని క్రికెట్ స్టేడియంను సందర్శించేందుకు శ్రీచరణి బయలుదేరి వెళ్లారు. అలాగే.. నేడు సొంత జిల్లా కడపకు శ్రీచరణి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రక్రికెట్ అసోషియేషన్ సౌజన్యంతో జిల్లా క్రికెట్ అసోసియేషన్.. శ్రీచరణిని ఘనంగా సత్కరించనుంది. క్రికెటర్ శ్రీచరణి శుక్రవారం ఉదయం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అందరి అభిమానం చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. కుటుంబం నుంచి నాకు చక్కటి ప్రోత్సాహం ఉంది. మా మామ నన్ను క్రికెట్ ఆడించేవారు. నేను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లో శిక్షణ పొందాను. ఇది మొదటి అడుగు మాత్రమే.. ముందు చాలా ఉంది. ప్రధాని మోదీని కలిసినప్పుడు భవిష్యత్ కార్యాచరణపై సలహాలిచ్చారని అన్నారు.

# వందేమాతరం తరతరాలకు స్ఫూర్తిమంత్రం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "నవంబర్ 7 ఒక చారిత్రకమైన రోజు. వందేమాతరం 150 ఏళ్ల మహోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ పవిత్ర సందర్భం కోట్లాది మంది భారతీయులలో కొత్త స్ఫూర్తిని, శక్తిని నింపుతుంది. వందేమాతరం అనేది కేవలం ఒక పదం కాదు, అది ఒక మంత్రం, ఒక శక్తి, ఒక కల, ఒక సంకల్పం. ఇది మనల్ని మన చరిత్రతో అనుసంధానిస్తుంది. మన ఆత్మవిశ్వాసాన్ని పెంచి, మనం సాధించలేని కల ఏదీ లేదని గుర్తుచేస్తుంది" అని తెలిపారు. మాతృభూమి కోసం ప్రాణాలర్పించిన వీరులకు ఆయన నివాళు లర్పించారు. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సంగ్రామానికి స్ఫూర్తినిచ్చిన గీతాన్ని స్మరించుకోవడం గర్వంగా ఉందన్నారు. "ప్రాణత్యాగం చేసిన వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు చివరిగా పలికిన మాట వందేమాతరం అయి ఉంటుంది. వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడానికి భారతీయులందరినీ ఏకం చేయగల శక్తి వందేమాతరానికి ఉంది" అని ఆయన అన్నారు. పౌరులు తమ గళంతో వందేమాతరం పాడి పంపేందుకు ఒక డిజిటల్ పోర్టల్‌ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం 9:50 గంటలకు దేశవ్యాప్తంగా ప్రజలు ఉన్నచోటనే సామూహికంగా వందేమాతరం పూర్తి గీతాన్ని ఆలపించారు. పాఠశాలలు, కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో పౌరులు ఉత్సాహంగా పాల్గొని ఢిల్లీలోని ప్రధాన కార్యక్రమంతో గొంతు కలిపారు. 1875 నవంబర్ 7న అక్షయ నవమి పర్వదినాన బంకించంద్ర ఛటర్జీ ఈ గీతాన్ని రచించారు. ఆయన రాసిన ప్రఖ్యాత నవల 'ఆనందమఠం'లో భాగంగా ఈ గీతం తొలిసారిగా 'బంగదర్శన్' అనే పత్రికలో ప్రచురితమైంది. మాతృభూమిని శక్తికి, సౌభాగ్యానికి ప్రతీకగా వర్ణించిన ఈ గీతం, అనతికాలంలోనే భారత స్వాతంత్ర్య ఉద్యమానికి, ముఖ్యంగా స్వదేశీ ఉద్యమానికి ప్రధాన నినాదంగా మారింది. భాషా, ప్రాంతీయ భేదాలను అధిగమించి జాతీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. 19వ శతాబ్దపు బెంగాల్ మేధావులలో ఒకరైన బంకించంద్ర ఛటర్జీ ఆధునిక భారత జాతీయవాద స్ఫూర్తిని రగిలించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ ఉత్సవాలు 2026 నవంబర్ 7 వరకు కొనసాగుతాయి.

# ప్రజలందరికీ పల్లె రోడ్ల సమాచారం

## సాస్కి నిధులతో పనులు చేపట్టాలి

## అధికారులతో సమీక్షలో డిప్యూటీ సీఎం పవన్

అమరావతి, **నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)**

పల్లె ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, గుంతలు లేని రహదారులు అందుబాటులో ఉంచాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పల్లెపండుగ 2.0, అడవి తల్లిబాట పనుల పురోగతి, జల్‌జీవన్ మిషన్, స్వమిత్వ పథకాలపై ఆయన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. పల్లె రోడ్ల సమాచారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో జియో రూరల్ రోడ్డు మేనేజ్‌మెంట్ సిస్టం(జీఆర్ఆర్ఎంఎస)ను త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్టమెంట్ (ఎస్ఏఎసీఐ) నిధులతో పల్లె పండగ 2.0 ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆయన ఆదేశించారు. జల్‌జీవన్ మిషన్, పల్లెపండుగ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలని స్పష్టం చేశారు. నిధులు అందుబాటులో ఉన్నా... పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడంపై పవన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అడవి తల్లిబాట, జల్‌జీవన్ మిషన్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా తక్షణం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జీఆర్ఆర్ఎంఎసకు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుని రహదారులకు మెరుగుపరుచుకునేలా ఈ సాంకేతిక ఉండాలని చెప్పారు. దీన్ని త్వరితగతిన అభివృద్ధి చేయాలని, 48గంటల్లో అందుకు సంబంధించి ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం కావాలని స్పష్టం చేశారు. అడవితల్లి బాటను పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకొని ఈ సిస్టమ్‌కు అనుసంధానం చేయాలని పవన్ సూచించారు.

# షుగర్ వ్యాధి ఉంటే వీసా రానట్టే..


(మొదటి పేజీ తరువాయి)

కాన్సులర్ కార్యాలయాలకు అగ్రరాజ్య విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సాధారణంగా అమెరికా వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారి ఆరోగ్య స్థితిని ఇమిగ్రేషన్ అధికారులు పరిశీలిస్తారు. టీబీ వంటి అంటు వ్యాధులు ఉన్నాయో లేదో స్క్రీనింగ్ చేస్తారు. ఈ నిబంధనలను తాజాగా సవరించారు. మరిన్ని వ్యాధులను ఈ జాబితాలో చేరుస్తూ మార్గదర్శకాలు రూపొందించారు. అంటే.. ఇకపై వీసా కోసం దరఖాస్తు చేసుకున్న వలసదారుల మెడికల్ హిస్టరీపై అధికారులు మరింత దృష్టి సారించ నున్నారు. వారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతుంటే తిరస్కరించాలన ఇనిర్ణయించారు. హృద్రోగ సమస్యలు, శ్వాస సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, డయాబెటిస్, జీవక్రియ, నాడీ సంబంధిత వ్యాధులు, మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడేవారిని సంరక్షించాలంటే లక్షల డాలర్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇక, ఒబెసిటీ కారణంగా ఆస్తమా, స్లీప్ ఆప్నియా, హై బీపీ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఇలాంటి వ్యాధిగ్రస్తులకు సుదీర్ఘ వైద్య సంరక్షణ అవసరం. ఆర్థిక భారం కూడా ఎక్కువే. అందుకే వలసదారుల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి వారు ప్రభుత్వ వనరులపై ఆధారపడుతారో లేదో గుర్తించాలి. ఒకవేళ అలాంటి వారైతే అమెరికాలోకి ప్రవేశాన్ని తిరస్కరించాలని ఆ మార్గదర్శకాల్లో వెల్లడించారు. అయితే, ఈ వార్తలపై అమెరికా విదేశాంగ శాఖ స్పందించలేదు. దీంతో ఈ రూల్స్ అమల్లోకి వచ్చాయా లేదా అన్న దానిపై స్పష్టత లేదు.

# జనావాస ప్రాంతాల్లో వీధి కుక్కలు కనపడొద్దు!

న్యూఢిల్లీ, **నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)** ( వీధి కుక్కల నియంత్రణ వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. పౌరుల భద్రత, చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యానికి గురైన వారి రక్షణకు అత్యంత ప్రాధాన్యంఇస్తూ దేశంలోని అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీ చేసింది. విద్యాసంస్థలు, బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల నుంచి వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. వీధి కుక్కలను పట్టుకుని సంతానోత్పత్తి నియంత్రణ శస్త్రచికిత్స చేసిన తర్వాత కూడా తిరిగి అదే ప్రదేశంలో వదిలి పెట్టరాదని ఆదేశించింది. అలాగే, జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్ వేలపై పశువుల విచ్చలవిడి సంచారంపైనా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఆలనా పాలనా లేకుండా రోడ్లపై సంచరించే పశువులను తక్షణమే గోశాలలకు తరలించాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వాలు, జాతీయ రహదారుల శాఖ, స్థానిక సంస్థలు, హైవే గస్తీ బృందాలు పకడ్బందీగా ఈ ఆదేశాలను అమలు చేయాలని స్పష్టం చేసింది. తమ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమైతే రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది. దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం శుక్రవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.

# పెట్టుబడుల వెల్లువ



(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో క్లస్టర్ వారీగా పారిశ్రామికాభివృద్ధి చేపడతామని తెలిపారు. మూడు మెగా సిటీలు, 15 ఇండస్ట్రియల్ జోన్లను అభివృద్ధి చేస్తామన్నారు. పెట్టుబడుల సదస్సు కంటే ముందే వివిధ పరిశ్రమలకు శంకుస్థాపన చేస్తామన్నారు. ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన పెట్టుబడుల వివరాలు ఇలా ఉన్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్స్ లిమిటెడ్ రూ.202 కోట్లు పెట్టే పెట్టుబడులతో 436 మందికి ఉద్యోగాలు దక్కుతాయని అంచనా వేస్తున్నారు. ఎపిటోమ్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.700 కోట్లు, ఎన్‌పీఎస్‌పీఎల్ అడ్వాన్స్ మెటీరియల్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,081 కోట్లు, క్రయాన్ టెక్నాలజీ లిమిటెడ్ –రూ.1,154 కోట్లు, ఎస్‌సీఐసీ వెంచర్స్ ఎల్ఎల్పీ – రూ.550 కోట్లు, ఇండిచిప్ సెమీ కండక్టర్స్ లిమిటెడ్ – రూ.22,976 కోట్లు, ఫ్లూయింట్‌గ్రిడ్ లిమిటెడ్ – రూ.150 కోట్లు, మథర్సన్ టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్ – రూ.110 కోట్లు, క్వార్ట్జ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.115 కోట్లు, రహేజా కార్ప్ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.2,172 కోట్లు, విశాఖ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.2,200 కోట్లు, ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.119 కోట్లు, సీల్ సోలార్ పీ12 ప్రైవేట్ లిమిటెడ్ – రూ.1728 కోట్లు పెట్టుబడులకు సిద్ధపడ్డాయి. అలాగే నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్ – రూ.7,972 కోట్లు, మైరా బే వ్యూ రిసార్ట్స్ – రూ.157 కోట్లు, విశ్వనాథ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.51 కోట్లు, సున్నా స్పాంజ్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.1247 కోట్లు, సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ – రూ.8570 కోట్లు, వాల్టన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 1682 కోట్లు, ఏఎమ్‌జీ మెటల్స్ అండ్ మెటీరియల్స్ లిమిటెడ్ – రూ.44,000 కోట్లు, వాసంగ్ ఎంటర్ ప్రైజెస్ – రూ.898 కోట్లు, బిర్లా లిమిటెడ్ – రూ.240 కోట్లు, సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ – రూ.1,090 కోట్లు, భారత్ డైనమిక్స్ – రూ.489 కోట్లు, శ్రీవేదా ఇన్నోవేషన్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.12 కోట్లు పెట్టుబడులకు అంగీకరించాయి. మరోవైపు ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ ఏపీలో రూ.5,942 కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా నాయుడుపేటలో సౌర యూనిట్‌ను ప్రారంభించబోతున్నట్లు మంత్రి నారాలోకేశ్ తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల సుమారు 3,500 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. సౌరశక్తి ప్రాజెక్టు కోసం ఏపీఐఐసీ ద్వారా 269 ఎకరాలు కేటాయించామన్నారు. దేశంలోనే రెండో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ సోలార్ సెల్ ప్రాజెక్టు ఏపీకి రానున్నట్లు చెప్పారు.

## మూడు మెగా సిటీలు... మాస్టర్ ప్లాన్లు

రాష్ట్రంలో మూడు మెగా సిటీలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యాన్ని సీఎం పునరుద్ఘాటించారు. "అనకాపల్లి నుంచి విజయనగరం వరకు విశాఖను, అలాగే అమరావతి, తిరుపతి నగరాలను మెగా సిటీలుగా అభివృద్ధి చేయాలి. అమరావతికి ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఉంది. విశాఖ, తిరుపతిలకు కూడా వెంటనే మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ఈ నగరాలను టూరిజం, ఐటీ సహా వివిధ పరిశ్రమలకు కేంద్రాలుగా తీర్చిదిద్దాలి" అని సీఎం అన్నారు. మున్సిపల్, పరిశ్రమలు, ఐటీ, పర్యాటక శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ నగరాలను నివాసయోగ్యంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించారు. గూగుల్ డేటా సెంటర్ రాకతో విశాఖకు మరిన్ని కంపెనీలు రానున్నాయని, వాటికి అవసరమైన భూ లభ్యత ఉండేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలో మూడు ఎకనామిక్ కారిడార్లు ఏర్పాటు కానున్న నేపథ్యంలో, వాటి అభివృద్ధిని పర్యవేక్షించేందుకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తామని ప్రకటించారు.

పెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించాలి

ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న పెట్టుబడుల సదస్సును అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఘనంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎస్ఐపీబీ ఆమోదించిన పరిశ్రమలకు వెంటనే శంకుస్థాపనలు చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ సహా ఇతర మంత్రులు వివిధ జిల్లాల్లో ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటామని తెలిపారు. తాను ఇటీవల జరిపిన విదేశీ పర్యటనల్లో పలువురు పారిశ్రామికవేత్తలను సదస్సుకు ఆహ్వానించానని, వారు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు, సదస్సుకు హాజరయ్యేందుకు సుముఖత వ్యక్తం చేశారని వివరించారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, టీజీ భరత్, నారాయణ, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా

(మొదటి పేజీ తరువాయి)

విద్య అనేది సేవ.. వ్యాపారం కాదని స్పష్టం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సేవ చేయడం లేదు.. వ్యాపారం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. శుక్రవారం గాంధీభవన్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఫీజు రీయంబర్స్ మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫీజురీయంబర్స్‌మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు ఇటీవల బంద్‌కు పిలుపునిచ్చాయి. ప్రభుత్వం వెంటనే ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశాయి. లేకపోతే నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించాయి. తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలను కొనసాగించడం చాలా కష్టంతో కూడుకున్నదని ప్రైవేటు విద్యాసంస్థలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు విద్యాసంస్థలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు. మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం గతంలో ఉన్న బకాయిలపై చర్చిస్తామని అన్నారు. అయితే బందులతో విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దన్నారు. ఇలా చేయడం విద్యార్థులపై ప్రభావం చూపదా అని అన్నారు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. రాష్ట్రానికి నెలకు రూ.18వేల కోట్ల ఆదాయం వస్తోంది. జీతాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోనూ మిగిలేది రూ.5వేల కోట్లే. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండి. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా? కాలేజీలను బంద్ చేయించినవారితో చర్చించేదేముంది? ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో నాకు తెలుసు. కాలేజీలో నిబంధనలు పాటించకపోతే ఎలా? ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా? విద్య వ్యాపారం కాదు.. విద్యను సేవగా భావించాలి. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు ఉన్నాయి. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేస్తారా? బీసీ నేత ఆర్.కృష్ణయ్య కూడా అమాయకంగా వాళ్ల ఉచ్చులో పడ్డారు. ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ ముందుకొస్తే వాళ్ల చేతికే చిట్టా ఇస్తా. నాలుగు నెలలు ప్రభుత్వాన్ని మీరే నడపండని సీఎం అన్నారు.

# చేసింది చెప్పుకోలేం...
# అదే మన బలహీనత!



- కల్యాణదుర్గంలో 'ఉత్తమ కార్యకర్తల సమావేశం' కార్యకర్తలకు దిశానిర్దేశం
- చేసింది చెప్పుకోకపోవడం వల్లే గతంలో ఓడిపోయామన్న లోకేశ్
- పనిచేసే కార్యకర్తలను జల్లెడబట్టి నామినేటెడ్ పదవులు ఇస్తామని వెల్లడి
- వైసీపీ శవరాజకీయాలు, ఫేక్ ప్రచారాలపై తీవ్ర విమర్శలు

కళ్యాణదుర్గం**నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)**

గత 16 నెలల పాలనలో ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, కార్యకర్తలంతా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అధికారంలోకి వచ్చాక మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో నిర్వహించిన 'ఉత్తమ కార్యకర్తల సమావేశం'లో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక కేసులు, దాడులను ఎదుర్కొని పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి గౌరవించేందుకే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "మన పార్టీలో ఓ జబ్బు ఉంది. మనం చేసిన మంచి పనులను కూడా సరిగా చెప్పుకోలేం. నాతో సహా అందరం ప్రజలకు ఏదో చేయాలనే తపనతో పనిచేస్తాం తప్ప, చేసింది ప్రచారం చేసుకోం. గతంలో అనంతపురం జిల్లాకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కియా మోటార్స్ పరిశ్రమను తెచ్చినా, ఆ విషయాన్ని ప్రజలకు బలంగా చెప్పలేకపోయాం. దాని ఫలితంగానే 2019 ఎన్నికల్లో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఈసారి ఆ పొరపాటు పునరావృతం కాకూడదు" అని అన్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4,000 పింఛను, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామని, ఒక్క పింఛన్లకే ఏటా రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఈ విషయాలన్నీ ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు.

పార్టీ కోసం పనిచేసే నిజమైన కార్యకర్తలను గుర్తించి, జల్లెడ పట్టి నామినేటెడ్ పదవులు ఇస్తున్నామని లోకేశ్ భరోసా ఇచ్చారు. "పార్టీ సభ్యత్వం, 'మన టీడీపీ', 'బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారంటీ' వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న వారిని గుర్తిస్తున్నాం. ఇది ఆరంభం మాత్రమే. నామినేటెడ్ పదవుల్లో మొదటి రౌండ్ పూర్తయింది, మరో రౌండ్ ఉంది. ఎవరూ ఆందోళన చెందవద్దు. నేను మర్చిపోయినా, చంద్రబాబు గారు మిమ్మల్ని మర్చిపోరు" అని ఆయన హామీ ఇచ్చారు. అయితే, కొందరు చిన్న చిన్న సమస్యలకు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం సరైన పద్ధతి కాదని, పార్టీ అంతర్గత విషయాలను మనమే పరిష్కరించుకోవాలని హితవు పలికారు. మన పోరాటమంతా రాజకీయ ప్రత్యర్థి వైసీపీతోనే ఉండాలని స్పష్టం చేశారు.



వైసీపీ తీరుపై లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "వైసీపీకి శవరాజకీయాలు వెన్నతో పెట్టిన విద్య. శ్రీకాకుళం గుడి ఘటనలో తొమ్మిది మంది చనిపోతే, ఆ విషాదాన్ని కూడా రాజకీయం చేయాలని చూశారు. 94 ఏళ్ల పాండా వ్యాఖ్యలను ఎడిట్ చేసి ఫేక్ ప్రచారం చేశారు. మన తెలుగు బిడ్డ, క్రికెటర్ శ్రీచరణి విషయంలోనూ కులాన్ని తెరపైకి తెచ్చేందుకు ప్రయత్నించారు. గతంలో 32 మంది కమ్మ డీఎస్పీలకు ప్రమోషన్లు ఇచ్చారని తప్పుడు ప్రచారం చేశారు, కానీ వాస్తవానికి అందులో నలుగురే ఉన్నారని తేలింది. ఇలాంటి ఫేక్ ప్రచారాలను ప్రజల్లో ఎండగట్టాలి" అని పిలుపునిచ్చారు. అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ నేతలు అసెంబ్లీ నుంచి పారిపోయారని, కానీ చంద్రబాబు సింహంలా ఒంటరిగా నిలబడి పోరాడారని గుర్తుచేశారు. అధికారం వచ్చిందన్న గర్వం, అహంకారం వద్దని, మంత్రుల నుంచి కార్యకర్తల వరకు అందరూ టీమ్ వర్క్‌గా పనిచేయాలని లోకేశ్ సూచించారు. "గతంలో మనం పడిన కష్టాలను, నాపై పెట్టిన అట్రాసిటీ, మర్డర్ కేసులు, చంద్రబాబు గారిని 53 రోజులు జైల్లో పెట్టిన సంగతి మరువద్దు. ఎర్రబుక్కును ఎగతాళి చేసిన వారి పరిస్థితి ఏమైందో చూశారు. కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని హెచ్చరించారు.

# జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 7)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం కార్యక్రమం ఈ రోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరియు రోగులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా. ప్రకాష్ మాట్లాడుతూ క్యాన్సర్‌ను త్వరిత గుర్తింపు మరియు సమయానికి చికిత్స ద్వారా నివారించవచ్చు. ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని తెలిపారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ
క్యాన్సర్‌పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడం, ఆరోగ్య పరీక్షల ప్రాధాన్యతను తెలియజేయడం కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాము అన్నారు.కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూ క్యాన్సర్ చికిత్సలో నిపుణులు వివిధ రకాల క్యాన్సర్‌లు, వాటి లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. హాస్పిటల్ క్యాంపస్‌లో క్యాన్సర్ అవగాహన ర్యాలీ కూడా నిర్వహించాము" అని తెలిపారు.ఈ సందర్భంగా వైద్యులు, విద్యార్థులు కలిసి రోగులకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం కూడా నిర్వహించారు.కార్యక్రమంలో స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సి ఎస్ - ఆర్ ఎం ఓ డా. హేమనలిని, ఆసుపత్రి ఆర్ ఎం ఓ. డా. వెంకటరమణ, ప్రొఫెసర్ డా. ఉమా మహేశ్వర రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివ బాల, డా. బాలాజీ, ప్రివెంటివ్ అంకాలజీ నోడల్ ఆఫీసర్ డా. నాగరాజు, డా. సాయి మాధురి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో హంద్రీ-నీవా నీటితో చెరువులను పూర్తి స్థాయిలో నింపాలి

### జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 7)**
ఉమ్మడి కర్నూలు జిల్లాలో హంద్రీ%-%నీవా నీటిని ఉపయోగించి అన్ని చెరువులను త్వరితగతిన పూర్తి స్థాయిలో నింపాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.
జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, రెండు జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో ఇరిగేషన్, వ్యవసాయం, మత్స్యశాఖ, దేవాదాయ%-%ధర్మాదాయ శాఖ, నీటి యాజమాన్య సంస్థల పనితీరు పై సమీక్ష చేపట్టారు.ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ హంద్రీ%-%నీవా నీటితో ఇప్పటివరకు ఎన్ని చెరువులు నింపారో వివరించండి అని అధికారులను ఆరా తీశారు. దీనికి అధికారులు సమాధానంగా 73 చెరువులలో 45 చెరువులను పూర్తిగా, మిగతావి పాక్షికంగా నింపామని తెలిపారు. దీనిపై చైర్మన్ మిగతా చెరువులను కూడా త్వరితగతిన పూర్తి స్థాయిలో నింపాలని సూచించారు.
రబీ సీజన్‌లో రైతులకు శెనగ విత్తనాల పంపిణీ వేగవంతం చేయాలని సూచిస్తూ, ఇప్పటివరకు కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెరో 12 వేల క్వింటాళ్లు పంపిణీ చేసినట్లు అధికారులు వివరించారు.ఉపాధి హామీ పనులపై మాట్లాడిన ఆయన, "కొన్ని గ్రామాల ప్రజలు వలసలు ఎక్కువగా వెళ్తున్నారు. వారితో పాటు పిల్లలు వెళ్తుండడం వల్ల వారి చదువు, భవిష్యత్తు దెబ్బతింటోంది. ఈ వలసలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి. అవసరమైతే పిల్లల కోసం సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలి" అన్నారు.అలాగే ఉపాధి హామీ పథకంలో పొలాలకు రహదారులు వేయిస్తే రైతులకు సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.అవుకు, గోరుకల్లు రిజర్వాయర్ల నుండి రబీకి నీటి విడుదల పరిస్థితులను సమీక్షించి, రిజర్వాయర్ల నిర్వహణ, మరమ్మతులు సమయానికి పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.



# వందేమాతర గీతం స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణాస్ఫూర్తి

### వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తి సందర్భంగా కేఎంసీ లో ప్రత్యేక కార్యక్రమం






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 7)**
స్వతంత్ర పోరాటంలో వందేమాతర గీతంకు ప్రత్యేక స్థానం ఉందని, ఈ గీతం లక్షలాది మందిని స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిపించిందని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మరియు కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ పేర్కొన్నారు.వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు కర్నూలు మెడికల్ కాలేజీలో విద్యార్థులచే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ వందేమాతరం' అంటూ ఉరి కంభం వైపు నడిచిన మొట్టమొదటి వ్యక్తి బెంగాల్ సాయుధ పోరాట దళానికి చెందిన వీరయోధుడు కుదిరామ్ బోస్, అని తెలిపారు.విద్యార్థులకు వందేమాతర గీతం చరిత్రను వివరించిన అనంతరం అందరితో కలిసి గీతాన్ని సమూహంగా ఆలపించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సింధియా శుభప్రద, ఆనాటమీ విభాగాధిపతి ప్రొ. డా. శోభ దేవి, బయోకెమిస్ట్రీ విభాగాధిపతి డా. కిరణ్మయి, వైద్యాధ్యాపకులు డా. కృష్ణమోహన్, డా. సోమశేఖర్, డా. రేఖ, డా. గాయత్రి, డా. విజయలక్ష్మి, డా. మనోజ్‌కుమార్ రెడ్డి, డా. లోకనాథ్, డా. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అలక్ష్యం తట్టనంటూ హెచ్చరిక


### నగరపాలక సంస్థ మేనేజర్ యన్. చిన్నరాముడు తనిఖీ





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 7)**
నగరపాలక సంస్థ మేనేజర్ యన్. చిన్నరాముడు సచివాలయ సిబ్బందిని విధి నిర్వహణలో అలక్ష్యం చూపరాదు అని సూచించారు. ప్రజల పట్ల నిబద్ధత, బాధ్యతతో వ్యవహరించాల్సిందని ఆయన స్పష్టంగా చెప్పారు.శుక్రవారం మేనేజర్ కుమ్మరి గేరి 9, 10, 11వ సచివాలయాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.హాజరు పట్టిక, మూమెంట్, వివిధ రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించడం, పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయడం, సమయపాలన పాటించడం ముఖ్యమని మేనేజర్ అన్నారు.అదేవిధంగా, బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా ఉండాలని, సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రజా సేవల్లో జాప్యం జరుగకుండా ప్రతి సిబ్బంది నిర్లక్ష్యం నివారించాలని సూచించారు.

# వివాహ వేడుకల్లో వైసీపీ ఇన్చార్జ్ రాజీవ్ రెడ్డి



**ఎమ్మిగనూరు, నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)** పట్టణంలోని బాబు ఫంక్షన్ హాల్ నందు, ప్రముఖ మల్లికార్జున హెూటల్ వారి స్థానికంగా మంచి పేరు గడించిన కుటుంబ సభ్యులు శ్రీ జీ. మాధవులు, శ్రీమతి జీ. లక్ష్మీదేవి గార్ల కనిష్ట పుత్రుడు చి. శ్రీ జీ. లక్ష్మీనారాయణ గారి వివాహ మహెూత్సవం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన దంపతులు ప్రేమ, సంతోషం, సౌభాగ్యం నిండిన జీవితం గడపాలని అందరూ ఆశీర్వదించారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

### -ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు, నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)** నియోజకవర్గానికి చెందిన 14 మంది బాధితులకు రూ. 8.94 లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని 146 మంది బాధితులు రూ.1.20 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్, పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గేయనికి 150 ఏళ్ళు పూర్తి



**ఎమ్మిగనూరు, నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్):**
భారత స్వాతంత్ర్య ఉద్యమంలో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా చేపట్టిన వందేమాతరం జాతీయ గేయాలాపనలో భాగంగా ఎమ్మిగనూరు స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి జాతీయ గేయాన్ని ఆలపించారు. నేటి నుంచి ఏడాది పాటు దేశమంతా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉత్సవాలు జరగనున్నాయి.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పాణ్యం మండలం : తమ్మరాజుపల్లె గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ వైసిపి



**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం,ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయాలని కూటమి నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇంటింటి దగ్గరకు వెళ్లి ప్రజలందరికీ చేత సంతకాల సేకరణలో పాల్గొని, వైయస్సార్సీపి సంక్షేమ పాలనకు



మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదవాడు ఇంగ్లీష్ మీడియం చదవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వ స్కూలను నాడు నేడు కింద ప్రభుత్వ స్కూలను డెవలప్మెంట్ చేసిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డి గది.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాటిని ప్రవేటీకరణ చేయడం దారుణంమని తెలిపారు.ఎలక్షన్ల ముందర తెలుగుదేశం నాయకులు హామీలు ఇవ్వడం జరిగింది, జగన్మోహన్ రెడ్డి ఇచ్చే పథకాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని చెప్పడం జరిగింది. ప్రజలందరూ కూడా మోస మాటలు నమ్మి ఓట్లేసి మోసపోవడం జరిగింది..అక్క చెల్లెలకు అందరికీ కూడా నెలకు 1500 ఇస్తామని చెప్పడం జరిగింది. సంవత్సరానికి 18 వేల రూపాయలు ఇస్తామని మోసం చేయడం జరిగింది..మా వైసీపీ ప్రభుత్వంలో సున్నా వడ్డీ , వైఎస్ఆర్ చేయూత ఇచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి ది.పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను దూరం చేయాలన్న దురుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం ఈ కుట్రలకు తెరతీసింది, దీనిని ఎంత మాత్రం సహించే ప్రసక్తే లేదు, అందులో భాగంగానే మననాయకుడు వైయస్ జగన్ పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని పాణ్యం నియోజకవర్గంలో సైతం ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు చేయడం ద్వారా జయప్రదం చేయాలని ప్రజలకి పిలుపునిస్తు.. ప్రజలందరు ఒకటి గుర్తుపెట్టుకోండి కష్టకాలంలో మన పార్టీ నమ్ముకొని పార్టీకోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు నాయకులకు మనం అధికారంలోకి వచ్చాక మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాణ్యంమాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ రెడ్డి ,పాణ్యం మండల నాయకులు,తమ్మరాజు పల్లె నాయకులు శేషరెడ్డి , బాలిరెడ్డి ,శేషయ్య , ఎంపీటీసీ వెంకటేశ్వర్లు,మల్లెల లక్ష్మి నారాయణ, వేదవ్యాస్, మధు,సుధాకర్ మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ తీర్పును పున: సమీక్షించండి

**- సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసిన మాలమహానాడు**

**-23న జరిగే మాలల రణభేరి కార్యక్రమంతో కేంద్రం తలదించక తప్పదు..**

**-మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజకుమార్..**



**నంద్యాల బ్యూరో నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)**
ఎస్సీ వర్గీకరణ తీర్పు పై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసినట్టు మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తీర్పును పునః సమీక్షించాలని తెలుగు రాష్ట్రాల తరపున మాల మహానాడు జాతీయ కార్యదర్శి చెన్నయ్య, ఉమ్మడి రాష్ట్రాల మాల కుల సంఘాల స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపోజి రమేష్ బాబు ఆధ్వర్యంలో పిటిషన్ వేశామన్నారు. ఎస్సీలను వర్గీకరించే అధికారం రాష్ట్రాలకు లేదన్నారు. ఇది ఆర్టికల్ 341 కి వ్యతిరేకమని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు క్రిమిలేయర్ వర్తించదని, 1992లో ఇందిరా సహని కేసు విషయంలో తేటతెల్లమైందన్నారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించిన విషయంలో పార్లమెంటుకు పూర్తి అధికారం ఉందని, ఎస్సీలను జాబితా నుంచి తొలగించాలన్న, చేర్చాలన్న, వర్గీకరించాలన్న పూర్తి అధికారం కేవలం పార్లమెంటుకే ఉందని చెప్పారు. ఈనెల 23న తెలంగాణలోని హైదరాబాద్ మహానగరంలో నిర్వహిస్తున్న మాలల రణబేరి కార్యక్రమాన్ని ఉమ్మడి రాష్ట్రాలలోని మాల ప్రజలంతా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. మాల రణభేరి కార్యక్రమంతో పున: సమీక్షించుకొని కేంద్ర ప్రభుత్వం తలదించక తప్పదు అన్నారు. మరి ముఖ్యంగా మాల మహానాడు జాతీయ కార్యదర్శి చెన్నయ్య, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో నూతన కమిటీ ఏర్పాటుకు సన్నహాలు సిద్ధం చేస్తున్నామన్నారు.

# కలుగోట్ల లో రైతుల అవగాహన సదస్సు

## క్షేత్ర సందర్శన-కెవికె శాస్త్రవేత్త రాఘవేంద్ర,

**ఎమ్మిగనూరు, నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్):**
కలుగోట్ల గ్రామంలో రైతుల అవగాహన మరియు క్షేత్ర సందర్శన నిర్వహించడమైనది అందులో భాగంగా కెవికె శాస్త్రవేత్త రాఘవేంద్ర, సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి మండల వ్యవసాయ అధికారి శివశంకర్,గ్రీన్ డిజిటల్ ట్రస్ట్ రేఖ,
కె.వికే శాస్త్రవేత్త సలహాలు సూచనలు చేస్తూ.
మిరప పంటలో ప్రస్తుతం జెమిని వైరస్,తామర పురుగు,అంతరక్నోస్ పురుగు ఉధృతి ఎక్కువగా ఉంది రసం పీల్చే పురుగులైన జిగురు పదార్థం విసర్జించటం వలన నల్ల మసి తెగులు వ్యాపించి కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్కలు ఎదుగుదల లోపించి, పూత కాండం మీద ప్రభావం చూపుతుంది. పచ్చ దోమ వల్ల తల్లి పురుగులు ఆకు అడుగు భాగంలో చేరి రసం పీల్చడం వలన ఆకులు పసుపు వర్ణముగా మారి దోనెలాగా ముడుచుకొని పోయి ఆకుల అంచులు ఎర్రబడటం జరుగుతుంది. పూత, కాయ మీద ప్రభావం చూపుతుంది, తామర పురుగు పిల్ల తల్లి పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి రసం పీల్చడం వలన



ఆకులు దోనెలాగా కిందకు ముడుచుకుని పోయి ఆకులు అడుగు భాగంలో వెండి చార కనిపిస్తుంది. రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు మొగ్గలు రాలిపోవడం, కొత్త మొగ్గలు ఏర్పడకపోవడం వలన దిగుబడి తగ్గుతుంది. నివారణకు పసుపు రంగు జిగురు అట్టలు ఎకరాకు 10, నీలం రంగు చిగురు అట్టలు ఎకరాకు 10 పెట్టుకోవాలి. వేపనూనె 5 మిల్లీలీటర్లు/లీటర్ నీటికి పిచికారి చేసుకోవాలి దీనివల్ల పురుగు గుడ్లను నివారిస్తుంది.
1) ఇమిడా క్లోప్రైడ్ 0.5 ఎం ఎల్ లీటీర్ నీటికి (లేదా)



2) అసిటామిప్రిడ్0.5ఎం ఎల్/లీటర్ నీటికి (లేదా)
3) పిప్రోనిల్ 2 ఎం ఎల్/లీటర్ నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.
4) ప్రొలోరాజ్ 24.4% ం టేబుకానాజోలు 12.1% ఈ వి. లిస్ ఫంగీసైడ్ ( అదామా వారి జమీర్) ఎకరానికి 400 ఎం ఎల్ పిచికారీ చేయాలని
మరియు పురుగుమందులు మార్చి మార్చి పిచికారి చేయాలి. ఈ కార్యక్రమానికి కొండన్న మరియు గ్రామ రైతులు, ఏఈఓలు నరసింహ,రసూల్,వినోద్ విహెచ్ఎ నాగరాజు తదితరులు ఉన్నారు.

# జిల్లా అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 7)**
జిల్లాలోని కార్పొరేట్ సంస్థలు జిల్లా సమగ్ర అభివృద్ధికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ) రివ్యూ కమిటీ సమావేశాన్ని ఆమె అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారుజిల్లా ప్రధానంగా వర్షాధార వ్యవసాయంపై ఆధారపడి ఉందని, ముఖ్యంగా పశ్చిమ ప్రాంత అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు తమ లాభాలలో కనీసం రెండు శాతం నిధులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం సిఎస్ఆర్ కార్యకలాపాల కోసం వెచ్చించాలి అని సూచించారు. ఈ నిధులను జిల్లా యంత్రాంగం సూచనల మేరకు ప్రణాళికాబద్ధంగా వినియోగించాలని ఆమె పేర్కొన్నారు. దీనికి అనుగుణంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి సమర్పించాల్సిందిగా జిల్లా



పరిశ్రమల జిఎం అశోక్ కుమార్‌ను ఆదేశించారు.
సమావేశంలో పాల్గొన్నవారు:
సిపిఓ భారతి, గ్రీన్ కో సంస్థ ప్రతినిధులు బాషా, శరత్చంద్రరావు, టీజీవీ ఇండస్ట్రీస్ రాఘవేంద్ర రెడ్డి, రాజేష్ కుమార్, హరి కిషోర్, జయరాజ్ ఇస్పాత్ అరవింద్, మారుతి ఇస్పాత్ అండ్ పైప్స్ శ్రీనివాస్, ఆదాని విల్మార్ రామమూర్తి, అర్సలర్ మిట్టల్ ఏఎమ్ గ్రీన్ ఎనర్జీ లక్ష్మీకాంత్ తదితరులు. అలాగే జిల్లా అధికారులు డిస్టిక్ ఇండస్ట్రీస్ జిఎం అశోక్ కుమార్, డీడీ జవహర్ బాబు, ఏడీ డేనియల్, సిపిఓ భారతి, జెడిఎం మధుసూదన్,



నాబార్డ్ మేనేజర్ సుబ్బారెడ్డి, డీఎంహెచ్ఓ భాస్కర్, జిల్లా ఔషధ నియంత్రణ అధికారి హనుమన్న, లేబర్ ఆఫీసర్ సీతా లక్ష్మి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, కర్నూలు కార్పొరేషన్ సతీష్ కుమార్ రెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ సందీప్ కుమార్, గూడూరు నగర పంచాయతీ కమిషనర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి పెట్టుబడులను అడ్డుకునేందుకు


# విద్వేషపూరిత కుట్రకు తెరలేపుతున్నాడు

## - దేవినేని ఉమామహేశ్వరరావు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, నవంబర్ 7: (రిపబ్లిక్ న్యూస్)**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి మరియు పెట్టుబడులను అడ్డుకునేందుకు విద్వేషపూరిత కుట్ర చేస్తున్నా రని తెలిపారు. గొల్లపూడి కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ, విదేశాల నుండి పెట్టుబడిదారు లు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఆసక్తి కనబరుస్తున్న వేళ, జగన్ రెడ్డి ద్వేషపూరిత వ్యాఖ్యలతో రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. ఇంటెలిజెన్స్, కౌంటర్ ఇంటెలి జెన్స్ విభాగాలు ఈ తరహా కుట్రలపై అప్రమత్తంగా ఉండా లని, పెట్టుబడులపై నమ్మకం కోల్పోయేలా చేసే చర్యలను తక్షణమే గుర్తించాల్సిన అవసరం ఉందని ఉమామహే శ్వరరావు సూచించారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల కాలంలో రాష్ట్రం అవినీతి, మత్తు పదార్థాలు, నాసిరకం మద్యం మయమైపోయిందని ఆయన తీవ్రంగా విమర్శించారు.



నాసి రకం మద్యం తయారీతో వేల కోట్లు దోచుకున్నారని, వేలాది మంది ప్రాణాలు బలైపోయా యని పేర్కొన్నారు. అలాగే వైసీపీ హయాంలో గంజాయి సాగును ప్రోత్సహించి,రాష్ట్రాన్ని గంజాయి అడ్డాగా మార్చారని ఆరోపించారు. విద్యా రంగంలో వైసీపీ వైఫల్యాన్ని ప్రస్తావిస్తూ, ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని, కూటమి ప్రభుత్వం మాత్రం మెగా డీఎస్సీ ద్వారా 16 వేల పోస్టులు భర్తీ చేసిందని తెలిపారు. ఉపాధ్యాయుల జీతాలు ఇవ్వడంలో విఫలమైన జగన్ ప్రభుత్వం గోడలకు రంగులు వేయడానికి 3,500 కోట్లు ఖర్చు పెట్టిందని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి స్వయంగా 90 కేసులు ఎదుర్కొంటున్నా రని, సీబీఐ, ఈడీ విచారణల్లో



ముద్దాయిగా ఉన్నారని ఉమ పేర్కొన్నారు. కోర్టు హాజరు తప్పించుకుంటూ వాయిదాల మినహాయింపు కోరడం సిగ్గు చేటు అని వ్యాఖ్యానించారు.
బందరు పోర్టు విషయంలో వైసీపీ రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టులను నాశనం చేసిందని, కూటమి ప్రభుత్వం ఆప్రాజెక్టును తిరిగి నిలబెట్టేందుకు కృషి చేస్తోందని చెప్పారు. ముగింపుగా, దేవినేని ఉమామ హేశ్వరరావు అన్నారు "ప్రజలు ఇప్పటికే నీ విధ్వంస పాలనకు తగిన బుద్ధి చెప్పారు. కేవలం 11 సీట్లు ఇచ్చి నీ అహంకారా నికి సమాధానం ఇచ్చారు. ఇకనైనా కుట్ర రాజకీయాలు మానుకుని ప్రజల సంక్షేమం గురించి ఆలోచించు జగన్ రెడ్డి."

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ఉద్యమం

## 12న అన్ని నియోజకవర్గాల్లో ర్యాలీలు


### ఈ ఉద్యమాన్ని అంతా కలసి విజయం చేయాలి -పార్టీ నేతలకు సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు

విజయవాడ, **నవంబర్ 7: (రిపబ్లిక్ న్యూస్)**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ఉద్యమం ప్రారంభించాం.. ప్రభుత్వం దిగివచ్చే వరకూ పోరాటం ఆగదు అని వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.. పార్టీ కీలక నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సమావేశంలో రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన పోస్టర్‌ల ఆవిష్కరణ, కోటి సంతకాలు, రచ్చబండ కార్యక్రమాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని తెలిపారు.. ఈ నెల 12న నియోజకవర్గాల్లో జరిగే ర్యాలీలకు అన్ని పార్టీలను, ప్రజా సంస్థలను కలుపుకుని పాల్గొనాలని సూచించారు. పార్టీ కమిటీలు, డేటా డిజిటలైజేషన్‌పై ప్రతి ఒక్కరూ సీరియస్‌గా దృష్టిపెట్టాలి. పార్టీ కార్యక్రమాలను సోషల్



మీడియా వేదికగా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని ఆయన సూచించారు. ప్రభుత్వం దిగివచ్చే వరకూ పోరాటం ఆగదు.. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే నాటికి అంతా పకడ్బందీగా సిద్ధం కావాలి అని.. పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లకు పిలుపునిచ్చారు సజ్జల రామకృష్ణా రెడ్డి.. అంతేకాక, ప్రజలకు మరింత చేరువయ్యేలా గొంతెత్తి నినదించాలి. ప్రతి ఒక్కరూ మొక్కుబడిగా కాకుండా చిత్తశుద్ధితో పనిచేయాలి అని సూచించారు సజ్జల రామకృష్ణారెడ్డి.. కాగా, రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేస్తామని కూటమి ప్రభుత్వం చెబుతుండగా.. పీపీపీ అంటే.. ఇది పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు మెడికల్ కాలేజీలను అప్పగించడమే అని వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు.. మెడికల్ కాలేజీలపై ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి నవంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం జిల్లా గుత్తి పట్టణం 10వ వార్డ్ లో ఉంటున్నటువంటి యువనాయకుడు బండగేరి రవి సోదరుడు వివాహానికి ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా యాదవ్, యర్రగుడి రమేష్, లాయర్ సోము, తొండపాడు సీనియర్ నాయకులు చిన్న రంగారెడ్డి యాదవ్,తొండపాడు డీలర్ మద్దిలేటి, గుత్తి సుధాకర గుత్తి ఆర్ఎస్ యువ నాయకులు పోతుల అరవింద్ యాదవ్, భరత్,బాలకృష్ణ, వంశీకృష్ణ, వెంకట్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది...

## గగన్ టీ కేఫ్ ను ప్రారంభించిన బిజెపి నాయకులు.




**గుత్తి నవంబర్ 07 (రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఉన్న పాత హీరో షోరూం ప్రక్కన గగన్ టీ కి కూటమి నాయకులు శుక్రవారం ప్రారంభించారు. గగన్ టి కేఫ్ నిర్వాకుడు బిజెపి నాయకుడు సంజీవ మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి నేను ఆహ్వానించిన వెంటనే పరువులు నాయకులు కార్యకర్తలు విచ్చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు తెగదొడ్డి తిమ్మారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి బలకం నారాయణరెడ్డి, బిజెపి పట్టణ, మండల అధ్యక్షుడు ఎంకప్ప, చంద్రశేఖర్, గుత్తి మహిళా కిసాన్ మోర్చా అధ్యక్షురాలు హేమలత, టిడిపి సీనియర్ నాయకుడు చెర్లోపల్లి చిరంజీవి డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శులు నూరుల్లా హాసన్ భాష ,ప్రేమ్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తొండపాడు జక్కలచెరువు గ్రామాల మధ్య కంకర క్రషర్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ






**గుత్తి నవంబర్ 7 ( రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం జిల్లా గుత్తి మండలం లోని తొండపాడు జక్కలచెరువు గ్రామాల మధ్య కంకర క్రషర్ ఏర్పాటు పై రెండు గ్రామాల ప్రజలతో అభిప్రాయ సేకరణ చేశారు గుంటకల్ ఆర్డీవో శ్రీనివాసులు అనంతపురం పర్యావరణ ఈ ఈ కిషోర్ రెడ్డి తాహసిల్దార్ పుణ్యవతి హాజరయ్యారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామాల్లో సిసి రోడ్లు వేయాలని ఉద్యోగా అవకాశాలు కల్పించాలని వైద్య శిబిరాలు నిర్వహణ మొక్కలు పెంపకం చేపట్టాలన్నారు రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు తొండపాడు బొలికొండ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు వెచ్చించాలని పెద్ద శబ్దం రాకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్ ఎంపీటీసీ నారాయణస్వామి ఉప తాహసిల్దారి సూర్యనారాయణ వీఆర్వో శ్రీనివాసులు సురేంద్ర కుమార్ స్వామి ఎన్జీవోలు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుత్తి నవంబర్ 07 (రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం జిల్లా గుత్తి మండలం జక్కల చెరువు గ్రామ ఎంపీటీసీ జింకల నారాయణ స్వామి ఆహ్వానం మేరకు మరియు ఉబిచర్ల సర్పంచ్ చితంబరి ప్రత్యేక ఆహ్వానం మేరకు కరిడికొండ గ్రామం బాట సుంకులమ్మ దేవాలయం నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఈ కార్యక్రమంలో గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ సీనా బాచుపల్లి మాజీ సర్పంచ్ వెంకట రాముడు డీలర్ రంగస్వామి రమేష్ రాజా శ్రీపురం సర్పంచ్ రామలింగమయ్య ఊబిచర్ల ఆయకట్టు చైర్మన్ శ్రీనివాసులు పరుశురాం గుత్తి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



## నందిగామలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

### రైతుల ఇబ్బందులు నివారించి న్యాయమైన ధర కల్పించాలంటూ అధికారులకు ఆదేశాలు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 7: (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని మార్కెట్ యార్డులో పత్తి రైతుల ప్రయోజనార్థం సెంట్రల్ కాటన్ కార్పొరేషన్ (సిసిఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే సౌమ్య "రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పత్తిని విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలి. మార్కెటింగ్ శాఖ అధికారులు, బయ్యర్లు రైతు పక్షాన పనిచేయాలి. ఎక్కడా అసౌకర్యం లేకుండా పారదర్శకంగా కొనుగోలు జరగాలి," అని సూచించారు. తరువాత ఆమె బయ్యర్ బాల నరసింహ నాయక్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్ (మార్కెటింగ్) రాజబాబుతో కలిసి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. 12 శాతం తేమ దాటిన పత్తిని కూడా సిసిఐ ద్వారా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలనిఆమె సూచించారు. తాజాగా అకాల వర్షాలు, తుఫానుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తుచేసిన ఎమ్మెల్యే సౌమ్య "కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షాన నిలుస్తుంది. రైతుల కష్టం వృథా కాకుండా వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు నాయకులు, మున్సిపల్ చైర్‌పర్సన్ మండల కృష్ణకుమారి, మార్కెట్ కమిటీ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్వారీ రోడ్డులో నిల్వ నీటిని తొలగించిన మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలో మొంథా తుఫాను ప్రభావంతో ఉమా కాలనీ, క్వారీ రోడ్డులో నీరు నిల్వ కావడంతో, ప్రభుత్వ విప్ మరియు స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా



చైర్‌పర్సన్ ఇంజిన్ సహాయంతో నిల్వ నీటిని బయటికి పంపించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని, త్వరితగతిన పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫణి శ్రీనివాస్, 18వ వార్డు కౌన్సిలర్ బండారు గంగమ్మ, స్థానిక కూటమి నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కంచికచర్లలో ప్రజా దర్బార్

## - ప్రజల సమస్యలకు తక్షణ స్పందన ఇచ్చిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల నవంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలోని కంచికచర్ల లో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే సౌమ్య, సంబంధిత శాఖాధికారులను పిలిచి, తక్షణ చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యలు, త్రాగునీటి లోపం, పంట నష్టాలు, రహదారి మరమ్మతులు వంటి అంశాలపై ప్రజలు పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు సమర్పించారు. అధికారులు వాటిని నమోదు చేసి, నివేదికలు తయారు చేశారు. ప్రజలతో మాట్లాడిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు: "ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి చేరి, త్వరిత పరిష్కారం కావడమే ప్రజా దర్బార్ ప్రధాన లక్ష్యం. ప్రతి అభ్యర్థనను జాగ్రత్తగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకుంటాం," అని తెలిపారు. ఈ సందర్భంగా కొంతమంది ప్రజల సమస్యలను ఎమ్మెల్యే అక్కడికక్కడే పరిష్క రించగా, మిగతా అంశాలను సమయానుసారం పరిష్కరించ మని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్య లను నేరుగా ఎమ్మెల్యేకు వివరించారు. తక్షణ స్పందన ఇచ్చినందుకు ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.



## జగ్గయ్యపేట పెద్ద శివాలయం పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి (పెద్ద శివాలయం) దేవస్థానం చైర్మన్‌గా అన్నపూర్ణ సేవా సమితి వ్యవస్థాపకులు మహంకాళి జయప్రకాష్ నేడు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే కొత్తగా నియమితులైన పాలకమండలి సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్



(తాతయ్య) ముఖ్య అతిథిగా పాల్గొని దేవస్థానం చైర్మన్ మహంకాళి జయప్రకాష్ కు మరియు పాలకమండలి సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ, దేవాలయాలు సామాజిక సేవా కేంద్రాలుగా మారి ప్రజలకు ఆధ్యాత్మిక విలువలు సేవా భావనను అందించాలన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన రెవెన్యూ క్రీడలు

## కళకళలాడిన ఆడిట్ స్టేడియం -కన్నుల పండుగగా మార్చ్ ఫాస్ట్

**అనంతపురం క్రీడలు, నవంబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లాలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం అనంతపురం నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో 7, 8, 9వ తేదీలలో 3 రోజుల పాటు నిర్వహించే 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములను ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సీసీఎల్ఏ (చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) %ಜ% స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఉమ్మడి జిల్లాల జాయింట్ కలెక్టర్ లు శివ్ నారాయణ్ శర్మ, మౌర్య భరద్వాజ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, అమరావతి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వందేమాతరం 150వ స్మారకోత్సవాల సందర్భంగా సీసీఎల్ఏ %ಜ% స్పెషల్ సిఎస్, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, తదితరులు వందేమాతరం జాతీయ గీతం ఆలాపన చేశారు. కార్యక్రమంలో ముందుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన రెవెన్యూ ఉద్యోగులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.



### రెవెన్యూ ఉద్యోగులు స్ఫూర్తితో పనిచేయాలి

ఈ సందర్భంగా సీసీఎల్ఏ %ಜ% స్పెషల్ సిఎస్ జి.జయలక్ష్మి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములను నిర్వహించడం జరుగుతోందని, 26 జిల్లాల నుంచి వచ్చిన రెవెన్యూ టీమ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ క్రీడలు జరుపుకోవడం చాలా అవసరం.. రెవెన్యూ ఉద్యోగులు అందరూ పనిలో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలి.. మంచి వాతావరణంలో ఎక్కువ సేవలు అందించడానికి క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ క్రీడలు నిర్వహించేందుకు రెవెన్యూ అసోషియేషన్, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మంచిగా పని చేశారు.. ఒక టీమ్ గా కలిసి పనిచేయాలి.. ఉద్యోగులంతా మంచి ఉత్సాహభరిత వాతావరణంలో క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొనాలన్నారు.

### రాష్ట్రస్థాయి క్రీడలను విజయవంతం చేయాలి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ చాలా సంతోషం.. అనంతపురం జిల్లాలో మొట్టమొదటి సారి 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ రాష్ట్రస్థాయి క్రీడలను విజయవంతం చేయాలన్నారు. ఎటువంటి ఉల్లంఘనలు లేకుండా క్రీడా స్ఫూర్తితో ఈ క్రీడలు నిర్వహించాలని కోరారు. రెవెన్యూ సిబ్బంది ప్రతి రోజు ఏదో ఒక పని మీద ఉంటారని, టీమ్ స్ఫూర్తితో ఎలాంటి ఒత్తిడిలు వచ్చినా కలిసి పనిచేయాలన్నారు.

### రాయలసీమ జిల్లాలో క్రీడలను నిర్వహించడం గర్వకారణం

ఈ సందర్భంగా అమరావతి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటికి 6 సార్లు రెవెన్యూ క్రీడోత్సవాలు నిర్వహించామని, ఈరోజు 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో నిర్వహించాలనే ఉద్దేశ్యంతో రాయలసీమలోని అనంతపురం జిల్లాలో ఈ క్రీడలను నిర్వహించామన్నారు. నిత్యం పనిఒత్తిడితో సతమతమవుతున్న రెవెన్యూ ఉద్యోగులకు ఈ క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయన్నారు. క్రీడా స్ఫూర్తితో క్రీడలను నిర్వహించడం జరుగుతోందని, క్రీడలు మన ఐక్యత అని, సమయపాలన, బాధ్యత ఇతరులకు ఆదర్శం కావాలన్నారు...

అనంతరం క్రీడలకు సంబంధించిన క్రీడా జ్యోతిని సీసీఎల్ఏ %ಜ% స్పెషల్ సిఎస్ వెలిగించారు. క్రీడలకు సంబంధించి కంటింజెంట్ కెప్టెన్లతో ప్రమాణం చేయించారు. తదనంతరం క్రీడలను సీసీఎల్ఏ %ಜ% స్పెషల్ సిఎస్ ప్రారంభించారు.

### సీసీఎల్ఏ - స్పెషల్ సిఎస్ చేతులమీదుగా చిరు సత్కారం

మార్చ్ ఫస్ట్ లో కాకినాడ జిల్లా 1వ బహుమతి, 2వ బహుమతి అనంతపురం జిల్లా, 3వ బహుమతి ఈస్ట్ గోదావరి జిల్లా, 4వ స్థానం నంద్యాల జిల్లా కైవసం చేసుకోగా, వారికి సీసీఎల్ఏ %ಜ% స్పెషల్ సిఎస్ చేతులమీదుగా చిరు సత్కారం చేశారు. ఆ తరువాత జిల్లా కలెక్టర్ ని, ఉమ్మడి జిల్లాల జాయింట్ కలెక్టర్లని, అసిస్టెంట్ కలెక్టర్ ని, ఉమ్మడి జిల్లాల డిఆర్ఓలని, ఆర్డీఓలను, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను సీసీఎల్ఏ %ಜ% స్పెషల్ సిఎస్ ఘనంగా సత్కరించారు. సీసీఎల్ఏ %ಜ% స్పెషల్ సిఎస్ ని జిల్లా కలెక్టర్, అమరావతి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు, తదితరులు సత్కరించారు. అనంతరం క్రీడాపోటీలను ప్రారంభించారు.

### బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు

ఆర్డీటీ క్రికెట్ స్టేడియంలో రెవెన్యూ క్రికెట్ క్రీడాకారులతో కలిసి సీసీఎల్ఏ %ಜ% స్పెషల్ సిఎస్, జిల్లా కలెక్టర్, జెసి, అసిస్టెంట్ కలెక్టర్, తదితరులు గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమిషనర్, కలెక్టర్, జెసి, అసిస్టెంట్ కలెక్టర్ క్రికెట్ ఆటలో పాల్గొని బౌలింగ్, బ్యాటింగ్ చేశారు. అనంతరం వ్ఆర్డీటి ప్రాంగణంలో జిమ్నాస్టియంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటుతో రక్తదానం చేయగా, సీసీఎల్ఏ %ಜ% స్పెషల్ సిఎస్, జిల్లా కలెక్టర్, జెసి, అసిస్టెంట్ కలెక్టర్, ఏపీ రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు, తదితరులతో కలసి రక్తదాతలకు పండ్లు, జ్యూస్ ఇచ్చి అభినందించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, ఆర్డీఓలు కేశవ నాయుడు, ఆనంద్ కుమార్, ఏబీవీఎస్బి శ్రీనివాస్, సువర్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, మల్లికార్జున రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జున, రమేష్ రెడ్డి, తిప్పేనాయక్, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ త్రినాధరావు, వైస్ ప్రెసిడెంట్లు శ్రీనివాస్, జీవన్ చంద్రశేఖర్, శ్రీరామమూర్తి, శ్రీనివాసమూర్తి, పెంచలరెడ్డి, జాహ్నవి, బంగారురాజు, సోమశేఖర్, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు, సెక్రటరీలు, ఏపీ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ విశ్వేశ్వర నాయుడు, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ రవీంద్రరెడ్డి, ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లాల అధ్యక్షులు, జిల్లా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోషియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ సంజీవరెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, సత్యసాయి ఏపీఆర్ఎస్ఓ ప్రెసిడెంట్ మధునాయక్, మీడియా ఇంచార్జి మునివేలు, డిఎస్డీఓ మంజుల, 26 జిల్లాల రెవెన్యూ ఉద్యోగులు, ఉమ్మడి జిల్లాల ఆర్డీఓలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.





# నంద్యాలలో ఘనంగా హాకీ శతాబ్ది ఉత్సవాలు

## నిర్వహించిన నంద్యాల హాకీ సంఘం

**ముఖ్య అతిథులుగా హాజరైన రెవరెండ్ బిషప్ సంతోష్ ప్రసన్న కుమార్, అటవీ శాఖ ఉన్నతాధికారి విజయ్ కుమార్, హాకీ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు చాణక్య రాజు,ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం**

**పాత తరం హాకీ క్రీడాకారులకు ఘనంగా సత్కారం -ట్రోఫీ లు అందుకున్న హాకీ పోటీ విజేతలు.**



భారత హాకీ శతాబ్ది ఉత్సవాల మ్యాచ్ ప్రారంభంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న బిషప్ సంతోష్ ప్రసన్న కుమార్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఆంధ్రప్రదేశ్ హాకీ అధ్యక్షులు చాణక్య రాజు.

**నంద్యాల బ్యూరో, నవంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):** శుక్రవారం భారత హాకీ శతాబ్ది ఉత్సవాలను నంద్యాల ఎస్పీజీ మైదానంలో నంద్యాల హాకీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

సభా ప్రారంభంలో వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వాహకులు, అతిథులు, విద్యార్థులు సామూహికంగా వందేమాతర గీతం ఆలాపించారు.

హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణిక్యరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలలో నంద్యాల డయాసిస్ బిషప్ రెవరెండ్ సంతోష్ ప్రసన్న కుమార్, శ్రీశైలం టైగర్ ప్రాజెక్టు ఫీల్డ్ డైరెక్టర్ విజయ్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణక్యరాజు మాట్లాడుతూ భారత హాకీ 1925లో ప్రారంభించబడిందని ఈరోజుతో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఈరోజు హాకీ ఇండియా ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం, భారత స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో 550 జిల్లాలలో 1000 హాకీ మ్యాచ్ లు నిర్వహిస్తున్నారని నంద్యాలలో కూడా నంద్యాల హాకీ సంఘం ఆధ్వర్యంలో హాకీ మ్యాచ్ లు నిర్వహిస్తున్నామని తెలిపారు.

బిషప్ సంతోష్ ప్రసన్న మాట్లాడుతూ రెండు చరితాత్మక సంఘటనలను నిర్వహించుకుంటున్నామని, జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అందరం కలిసి వందేమాతర గీతం పాడడం,జాతీయ క్రీడ అయిన హాకీ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ప్రపంచ హాకీ చరిత్రలో భారత హాకీ సువర్ణ అధ్యాయం లిఖించిందన్నారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ భారతదేశం ఒలింపిక్స్ లో అనేక స్వర్ణ పతకాలు సాధించడంలో కీలక పాత్ర వహించారని గుర్తు చేశారు. క్రీడలకు,ఇతర సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రకటించారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ భారత హాకీ 1928,1932,1936 వరసగా మూడు పర్యాయాలు ఒలింపిక్స్ లో స్వర్ణ పతకాలు, మొత్తం ఎనిమిది ఒలింపిక్స్ స్వర్ణ పతకాలు, ఒక రజతం, రెండు కాంస్య పతకాలను కైవసం చేసుకుందన్నారు. 1975 తర్వాత సాధారణ మైదానాల స్థానంలో ఆస్ట్రో టర్ఫ్ మైదానాలు ప్రపంచ హాకీలో రావడంతో భారత హాకీ కొంత వెనుకకు వెళ్లడం జరిగిందని,ఈ శతాబ్ది ఉత్సవాల స్ఫూర్తితో రానున్న ఒలింపిక్స్ లో భారత హాకీ తిరిగి స్వర్ణ యుగానికి నాంది పలుకుతుందని ఆకాంక్షించారు.

అటవీశాఖ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు.

నంద్యాల హాకీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన హాకీ మ్యాచ్ లను బిషప్ సంతోష్ ప్రసన్న కుమార్ ,శ్రీశైలం టైగర్ ప్రాజెక్టు ఫీల్డ్ డైరెక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ రవి కృష్ణ ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.

**మాజీ హాకీ క్రీడాకారులకు ఘన సత్కారం**

ఈ సందర్భంగా పాత తరం హాకీ క్రీడాకారులు విల్సన్, సాగర్ సిరిల్, చాణక్య రాజు, బాలరాజు, కారు రవి, దివాకర్, ప్రదీప్, వాసు కుట్టి ,బాబురావు, సునీల్ ముత్యం రాజు ,జానీ, కెనడి, స్టీఫెన్, శ్రావణ్ లను బిషప్ సంతోష్ ప్రసన్న కుమార్ సౌజన్యంతో, అతిథులు ఘనంగా సత్కరించారు.

**హాకీ శతాబ్ది పోటీ విజేతలకు ట్రోఫీల ప్రదానం**

బాలురు,బాలికల రెండు విభాగాలలో విజేతలుగా నిలిచిన నంద్యాల జట్లకు, బాలుర విభాగంలో ద్వితీయ స్థానం సాధించిన గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, తృతీయ స్థానం సాధించిన సంత జూటూరు జిల్లా పరిషత్ స్కూల్ , బాలికల విభాగంలో ద్వితీయ స్థానం సాధించిన సంత జూటూరు జడ్పీ స్కూల్, తృతీయ స్థానం సాధించిన నెరవాడ కేశవరెడ్డి స్కూల్ జట్లకు ట్రోఫీలను అతిథులు అందించి అభినందించారు.

**భారత హాకీ శతాబ్ది వ్యాసరచన వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం**

నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో హాకీ చరిత్ర పై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల లో విజేతలుగా నిలిచిన గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పదిమందికి జ్ఞాపికలు, మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు బహుమతులుగా అందజేశారు.

ఈ ఉత్సవాలలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, నంద్యాల హాకీ కార్యదర్శి సునీల్ ముత్యం రాజు, ఉపాధ్యక్షులు మాణిక్యం రాజు,ఖాదర్, సంయుక్త కార్యదర్శులు జెడ్.ఎస్.పి. దివాకర్, స్టీఫెన్, కార్యవర్గ సభ్యు లు శ్రావణ్,ఎస్ పి జి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మార్తమ్మ, మాజీ హాకీ క్రీడాకారుల ,విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా గ్రేవ్ క్రైమ్ కేసులపై ఇన్వెస్టిగేషన్ అధికారులతో సమీక్ష

### ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు వేగవంతం చేయండి

**గ్రేవ్ క్రైమ్ కేసుల లో గల ముద్దాయిల కదలికలపై ప్రత్యేక నిఘా ఉండాలి - నిర్ణీత గడువు లోపల దర్యాప్తు ముగించాలి -జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**





**నంద్యాల క్రైం, నవంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రేవ్, పెండింగ్ కేసుల ఇన్వెస్టిగేషన్ అధికారులతో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. పెండింగ్ కేసులను, ముఖ్యంగా మర్డర్, గ్రేవ్ క్రైమ్ కేసులను త్వరిత గతిన పరిష్కరించాలి. నేర పరిశోధనలో ఆధునిక టెక్నాలజీని, శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించాలి. పోక్సో కేసుల్లో ఛార్జి షీట్ త్వరగా దాఖలు చేసి, ముద్దాయిలకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి. ఎఫ్.ఎస్.ఎల్ రిపోర్ట్ వచ్చిన కేసులలో చార్జిషీట్ గౌరవ కోర్టు వారి నుండి తిరస్కరణకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రస్తుతం నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి వివరాలు, పురోగతిపై వివరాలను అడిగి పలుసూచనలు చేయడం జరిగింది. గ్రేవ్ కేసులు, యుఐ కేసులు, పిటి కేసులు, మర్డర్, సైబర్ క్రైమ్ కేసులు, పోక్సో కేసులు, మిస్సింగ్ కేసులు, ఎస్సీ ఎస్టీ కేసులపై ఇంతవరకు జరిగిన దర్యాప్తు, పురోగతిపై ఆరా తీశారు. మిస్సింగ్ కేసులు, అన్ ఐడెంటిఫైడ్ డెత్ బాడీ కేసులో తిరిగి దర్యాప్తును పునఃప్రారంభించాలన్నారు. క్రిమినల్ ఇంటిలిజెన్స్ సిస్టం అప్లికేషన్ లో ఎప్పటికప్పుడు చెక్ చేసుకుని కేసులలో పురోగతి సాధించాలి. రహదారి ప్రమాదాల నివారణ కొరకు చేయుచున్న స్పెషల్ డ్రైవ్ పై ప్రత్యేక శ్రద్ధ ఉంచి మైనర్ డ్రైవింగ్ ,ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్, స్టాప్ అండ్ ఫేస్ వాష్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యాక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి, ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డీఎస్పీ ప్రమోద్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నందిగామ నియోజకవర్గ రోడ్ల పరిస్థితులపై ఆర్ & బి చీఫ్ ఇంజనీర్‌తో చర్చించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 7: (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుక్రవారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా నందిగామ చందాపురం బైపాస్ అండర్‌పాస్ వద్ద ఆర్ అండ్ బి (రోడ్లు మరియు భవనాలు) శాఖ చీఫ్ ఇంజనీర్ మాధవి సుకన్య ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నియోజకవర్గంలోని ప్రధాన రహదారులు, ఉప రహదారుల పరిస్థితులపై సమగ్రంగా వివరించారు. ప్రజలు ఎదుర్కొం టున్న రవాణా సమస్యలు, వర్షా కాలంలో ఏర్పడుతున్న ప్రమాదాలు, రోడ్ల దుస్థితి వంటి అంశాలను ప్రస్తావిస్తూ, తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజల రవాణా సౌకర్యం, భద్రత మా ప్రభుత్వా నికి అత్యంత ప్రాధాన్యం. రోడ్ల పరిస్థితిపై స్పష్టమైన నివేదిక ఆధారంగా వెంటనే మరమ్మ తులు, అభివృద్ధి పనులు చేపట్టాలి" అని తెలిపారు.నియోజకవర్గ ప్రజల సమస్య లను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి సమయాను కూల చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు.

## హత్య యత్నం చేసిన 8 మందికి జైలు శిక్ష



**నంద్యాల క్రైం, నవంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):** సంజామల మండలం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన నెమలి లక్ష్మీనారాయణ రెడ్డి, నెమలి లక్ష్మీరెడ్డి అనే వారిని హత్య చేయాలనే ఉద్దేశ్యంతో గతంతో రెడ్డిపల్లె నుండి పేరుసోమల గ్రామానికి వెళ్ళే దారిలో పెద్దమ్మగుడి మలుపు వద్ద కత్తులు, కొడవళ్ళు వంటి ప్రమాదకర ఆయుధాలతో గుమిగూడి ఉన్నారని విశ్వసనీయ సమాచారం అందడంతో, అప్పటి కోయిలకుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.టి. కేశవరెడ్డి పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని, పంచనామా ద్వారా వారిని అదుపులోకి తీసుకొని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎనిమిది మంది నిందితుల పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. తదుపరి దర్యాప్తు పూర్తి చేసి కోర్టుకు చార్జ్‌షీట్ సమర్పించగా, విచారణ అనంతరం గౌరవ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి, ఆళ్లగడ్డ కోర్టు శుక్రవారం నేరం రుజువై, ముద్దాయిలకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.5,000/- జరిమానా విధించడం జరిగింది. విచారణ జరుగుతున్న సమయంలో ఏ2 (చిన్నపరెడ్డి హనుమంత రెడ్డి), ఏ3 (షేక్ కరీం భాష) మరణించడం జరిగినది.

## వందేమాతరం గీతం దేశభక్తిని, ఐక్యతను, జాతీయత ప్రతిబింబిస్తుంది

### జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్





**నంద్యాల క్రైం, నవంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):** వందేమాతరం" జాతీయ గీతం భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తినిచ్చిన ముఖ్యమైన పాట. ఈ గీతం నేటికి 150వ వసంతం పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వతంత్ర ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తినిచ్చిన ఈ గీతం యొక్క ముఖ్య ఉద్దేశంలో సిబ్బందికి వివరించడం జరిగింది. వందేమాతరం గీతంను స్వర్గీయ బతిన్ చటర్జీ 1852లో రచించినటువంటి వందేమాతర గీతాన్ని 1875లో భారత దేశ జాతీయ గీతం గా గుర్తించబడిందని, దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో చూపించిన స్ఫూర్తిని, త్యాగాన్ని గుర్తు చేస్తుందని, గతంలో ప్రజలలో చైతన్యానికి పాటల రూపంలో ఆటల రూపంలో ప్రజలలో చైతన్యాన్ని నింపడానికి ఎంతో ఉపయోగపడేదని, ఈ వందేమాతర గీతం భారతదేశంలో నివసించే అన్ని కులాలు మతాలు భాషలు ప్రాంతాలలో నివసించే ప్రజలలో స్వాతంత్ర్య సంపాదించడానికి ప్రజలను ఏకతాటిపై తేవడానికి ఈ వందేమాతర గీతం ఎంతో స్ఫూర్తిప్రదాయంగా నిలిచిందని అదే స్ఫూర్తిని ప్రజలకు సేవ చేసే క్రమంలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది కొనసాగించాలని ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, నలందా స్కూల్ విద్యార్థులు అంతా ఏకమై వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమం జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది తమ దేశభక్తిని, ఐక్యతను, జాతీయత పట్ల తమకున్న అంకితభావాన్ని మరోసారి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ఏఎస్పీ జావళి, జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి, సూర్యమౌళి, జీవన్ బాబు, రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్ సురేష్ బాబు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, పోలీసులు,స్పెషల్ పార్టీ సిబ్బంది స్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## శకునాల గ్రామం కొత్త బిల్డింగ్ లో దేవులాలకు శంకుస్థాపన చేసిన వస్తే పల్లె కుటుంబీకులు మరియు పాణ్యం ఎమ్మెల్యే





**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం, శకునాల గ్రామము నందు శుక్రవారం నాడు శ్రీ కాశి విశ్వేశ్వర, కళ్యాణ వెంకటేశ్వర, ఆంజనేయ స్వామి వార్ల దేవాలయము నిర్మాణమునకు యోగ గురువు వస్తేపల్లి పుల్లయ్య, ధర్మపత్ని విజయలక్ష్మి, వారి కుమారుడు కోడలు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు కలసి శంకుస్థాపన చేయటం జరిగింది. మరియు ఈ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి బాపనపల్లె నాగిరెడ్డి,పాల్గొన్నారు. ఈ కార్యక్రమము అంగరంగ వైభవముగా జరిగినదని కార్యక్రమ అధ్యక్షులు యోగ గురువు వస్తే పల్లె పుల్లయ్య తెలియపరిచారు. వస్తే పల్లె కుటుంబీకులకు గ్రామస్తులు స్వాగతం పలుకుతూ వారికి ఎల్లవేళలా అందరి దేవుళ్ళ మరియుగ్రామస్తులు దీవెనలు ఉంటాయని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు గ్రామ మహిళలు గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది, విగ్రహాల ప్రతిష్ట చేయడం జరిగింది. వస్తే పల్లె కుటుంబీకులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు

## స్వాతంత్ర ఉద్యమంలో భారత జాతిని ఏకం చేసిన వందేమాతరం

**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్)** శుక్రవారం నాడు, ఓర్వకల్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో,వందేమాతరం గీతం 150 సంవత్సరంలు 7-11-2025 పూర్తి అయిన సందర్భంగా వందేమాతరం గీతాలాపన మండల పరిషత్ కార్యాలయం ఓర్వకల్లు నందు చేయడమైనది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది,%చీ=జు+టా% సిబ్బంది అగ్రికల్చర్ వారు పాల్గొన్నారు



# ప్రతి పౌరుడిలో దేశభక్తి నింపిన గేయం వందేమాతరం

**- బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు**

**రాఘవేంద్ర హై స్కూలులో ఘనంగా వందేమాతరం 150వ వార్షికోత్సవం**







**బండి ఆత్మకూరు, నవంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):-** భారత దేశంలోనీ ప్రతి పౌరుడిలో దేశభక్తి నింపి ఉద్యమ స్ఫూర్తి రగిలించిన గేయం వందేమాతరం అని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు అన్నారు. శుక్రవారం వందేమాతర గేయం 150వ వార్షికోత్సవం పురస్కరించుకొని స్థానిక రాఘవేంద్ర హై స్కూల్లో కరస్పాండెంట్ బిజ్జం వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వందేమాతర గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరిలో బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధుతోపాటు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఇంటి ఆదినారాయణ, మండల విద్యాశాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు లింగన్న వెంకటసుబ్బయ్య, నిమ్మకాయల సుధాకర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, బాలమునిలు ఉన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వారు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేమాతర గేయం యావత్ భారతాన్ని ఏకం చేసి భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను పెంపొందించిందన్నారు. నేటికీ వందేమాతరం గేయం ఆలాపన సమయంలో ప్రతి పౌరుడిలో ఎక్కడలేని ఉత్సాహం, ఉద్యమ స్ఫూర్తి రగిలిస్తుందన్నారు. ఈ సందర్భంగా గేయాన్ని రచించిన బంకించంద్ర చటర్జీనీ స్మరించుకున్నారు. ఆయన రచించిన ఈ గేయంతో స్వాతంత్ర ఉద్యమంలో ప్రతి ఒక్కరిలో పోరాట స్ఫూర్తి నింపిందని కొనియాడారు. అనంతరం రాఘవేంద్ర విద్యా మందిర్ యాజమాన్యం కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిథితులను శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎండి రోకియా బేగం, ఉపాధ్యాయ సిబ్బంది జయప్రకాష్ రెడ్డి, సుధాకర్, అవుటాల నారాయణరెడ్డి, మణిపాల్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకుడికి అపూర్వ గౌరవం దక్కింది

**- బిజెపి నాయకులు చింత నాగేశ్వరరావు**



**బండి ఆత్మకూరు, నవంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):-** మొంథా తుఫాన్ విపత్తు సమయంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేసిన విశేష సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించడం సంతోషకరమని బిజెపి నంద్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చింతా నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఎమ్మెల్యే స్వగ్రామం వేల్పనూరులో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ విపత్తు సమయంలో ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో తిరిగి నియోజకవర్గ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సమర్థవంతంగా ఎదుర్కున్నారన్నారు. తుఫాను తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఒకవైపు ప్రజలను అప్రమత్తం చేస్తూ మరోవైపు అధికారులకు తగిన సలహాలు సూచనలతో ఏలాంటి ప్రాణనష్టం జరగకుండా కాపాడారన్నారు. స్వయంగా ఆయనే చెరువులు, కుంటలు, వాగులు పరిశీలించి లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి ఇళ్లలోకి నీళ్లు వెళ్లిన బాధిత కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఎవరు అధైర్య పడొద్దు అండగా ఉంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయన విశేష సేవలను గుర్తించి ప్రశంసా పత్రం అందించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అభినందనలు తెలియజేశామని తెలిపారు.

# భారతమాత నీకు వందనం...

**హెల్త్ సూపర్వైజర్.. రాముడు.**



**జూపాడుబంగ్లా నవంబర్ 07 రిపబ్లిక్ న్యూస్ః** జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో భారతమాత గేయానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈరోజు భారతమాత నీకు వందనం అంటూ వందేమాతరం గేయం గురించి హెల్త్ సూపర్ వైజర్ రాముడు మాట్లాడుతూ వందేమాతరం గీతం రచించిన బంకిం చంద్ర ఛటర్జీ గురించి వివరించడం అయినది. ఈ సందర్భంగా 1875 నవంబర్ 07 తేదీన అక్షయ నవమి పర్వదినాన వందేమాతర గీతాన్ని బంకించంద్ర ఛటర్జీ రచించినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ గేయాన్ని రచించిన ఆయన భారతీయ బెంగాలీ నవల రచయిత అన్నారు. బ్రిటీష్ పాలనలో ఉన్న బెంగాల్ ప్రెసిడెన్సీ ప్రస్తుత పచ్చిమ బెంగాల్ లో 1838 లో జన్మించారు. ఆధునిక కల్పిత సాహిత్య నికి మార్గదర్శకత్వం వహించినట్లు ఆయన తెలిపారు. దీనితో పాటు బకింగ్ చంద్ర ఛటర్జి డిప్యూటీ. కలెక్టర్ గా కూడా పనిచేసినట్లు పేర్కొన్నారు. ఉద్యమ కారులకు, మనోబలాన్ని ఇచ్చింది. సామాన్యులను సమరయోధులుగా మార్చిందని తెలిపారు. భారతమాతకు వందనం, తియ్యని నీటితో కమ్మని పండ్లతో, చల్లని గాలులతో, పచ్చని పైరుతో విలసిల్లే భారత మాతకు వందనం, రాత్రులు తెల్లని వెన్నెలతో పులకిస్తు విరబూసిన చెట్లతో శోధిస్తూ స్వచ్ఛమైన నవ్వులతో మధురమైన మాటలతో మాకు సుఖాలు కలిగిస్తూ భారతమాతకు వందనంఅని రాముడు కొనియాడారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సిబ్బంది స్టాఫ్ సోగరాజు నర్సులు మరియు %ూ% చెంచన్న, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి

**క్యాన్సర్ పై విజయం సాధిద్దాం:- ఎంపిడిఓ గోపికృష్ణ .**





**జూపాడుబంగ్లా నవంబర్ 07 రిపబ్లిక్ న్యూస్ః** జూపాడుబంగ్లా మండలంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లోని డాక్టర్, గంగాధర్, మరియు డాక్టర్, సభ మేడం ఆధ్వర్యంలో ఈరోజు చేపట్టిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమం కు సిబ్బంది మరియు సచివాలయల సిబ్బంది హెల్త్ సెక్రటరీ లు,అందరూ కలిసి జాతీయ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ క్యాన్సర్ నవంబర్ 7వ తేదీ క్యాన్సర్ దినోత్సవం గా పరిగణించారు. కాబట్టి ఈ కార్యక్రమం తంగేడంచ గ్రామం లో సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా జూపాడుబంగ్లా ఎంపిడిఓ గోపి కృష్ణ పాల్గొన్నారు. మరియు సచివాలయం సెక్రటరీ , లక్ష్మణ స్వామి మరియు ఏఎన్ఎం, శ్వేత ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో పాల్గొని కొన్ని గ్రామ ప్రజలకు కొన్ని ముఖ్య విషయాలు చెప్పడం జరిగింది.

**జూపాడుబంగ్లా ఎంపిడిఓ గోపి కృష్ణ మాట్లాడుతూ:**

ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం వలన క్యాన్సర్ ప్రమాదాన్ని నివారించే కచ్చితమైన మార్గం కానప్పటికీ, బలమైన రోగనిరోధక శక్తి, వ్యవస్థ దానితో పోరాడు సహాయపడుతుంది. ధూమపానం, సిగరెట్లూ, మరియు పొగాకు అందరూ కూడా బంద్ చేయాలి . మీరు పొగాకు వాడే వారు అయితే, వెంటనే మానేయడం మీ ప్రధాన ప్రాధాన్యత గా మీ జీవన శైలి లో మార్పులు ఉండాలి అని అన్నారు . ప్రతి ఒక్కరు పండ్లు కూరగాయలు మరియు తృణధాన్యాలు, అధిక ఫైబర్ అదికంగా ఉండే ఆహారాలు తీసుకొవాలి అని ఎంపిడిఓ గోపి కృష్ణ ప్రజలకు అవగాహన కార్యక్రమం లో చెప్పడం జరిగింది. అంతేకాకుండా... హెల్త్ సూపర్వైజర్ రాముడు క్యాన్సర్ పై కొన్నిలిముఖ్యమైన విషయాలు ప్రజలకు సూచనలు ఇవ్వడం జరిగింది.

**హెల్త్ సూపర్వైజర్ రాముడు మాట్లాడుతూ,**

ఈ క్యాన్సర్ జన్యు పరమైన మార్పులు కణాల పెరుగుదల మరియు విభజన నియంత్రణ దెబ్బతీస్తాయి. ఇది క్యాన్సర్ అసాధారణ కణాలు పెరిగి క్యాన్సర్ గా మారుతాయి. పొగాకు వాడకం మద్యం సేవించడం సూర్యరశ్మి కి ఎక్కువ గా గురి కావడం, కొన్ని వైరస్ లు హార్మోన్ థెరపీ వంటివి క్యాన్సర్ ప్రమాదాన్ని ఎక్కువ చేస్తాయి. ఈ మార్పులు వంశపార్యంగా రావచ్చు. లేదా జీవనశైలి, పర్యావరణ కారకాల వల్ల కూడా ఏర్పడవచ్చుఅన్నారు. అనారోగ్యకరమైన ఆహారాలు అలవాట్లు కూడా క్యాన్సర్ కు ఒక కారణం అన్నారు. నిరంతరం దగ్గు, ఆకస్మాత్తుగా కనిపించే గడ్డ లేదా వివరించలేని బరువు తగ్గటం వంటి మార్పులను గమనించడం ముఖ్యం. శరీరంలో ఏవైనా మార్పులు గమనించ కలిగితే, వెంటనే మీ దగ్గర లోన ఉన్న వైద్యుడిని సంప్రదించాలి. క్యాన్సర్ ముందుగానే గుర్తించినపుడు చికిత్స మరింత సులభతరం అవుతుంది. అని రాముడు క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన ప్రజలకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్యకేంద్ర%శీ% సిబ్బంది, సిహెచ్ఓ, వాహబ్, మరియు, అన్నీ సచివాలయం ల హెల్త్ సెక్రటరీ లు, మరియు ఆశలు, మరియు, ఎమ్ ఎల్ హెచ్ పి లు, మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ గేయానికి 150 ఏళ్లు

# ఉద్యమ స్ఫూర్తి ముందుకు సాగేలా తెల్లదొరలను తరిమి కొట్టేలా

**150 వసంతాల వందేమాతరం ఉత్సవాలు**






**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 07, (రిపబ్లిక్ న్యూస్):** భారతావనిని ప్రతిబింబించిన వందేమాతరం గీతం... భక్తి ఆప్యాయతను కలగలిపిన ఓ సంక్షిప్త కావ్యం.. కేవలం ఇది ఒక పాట కాదు... భారత జాతిని మేల్కొల్పిన శక్తి....

ఆధ్యాత్మికంగా దేశాభివృద్ధికి అంకితమైన ఉద్యమ పోరాట స్ఫూర్తికి నేటికి 150 ఏళ్ళు పూర్తి. కోట్ల మంది దేశ ప్రజలు స్వేచ్ఛావాయువులు పీల్చుకోడానికి కారణమైన ప్రతి ఒక్కరి త్యాగం స్మరణీయం. బంకించంద్ర ఛటర్జీ 150 ఏళ్ల క్రితం ఈ గేయాన్ని రచించినప్పటికీ విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ తొలిసారిగా ఈ గేయం ఆలపించిన తర్వాత అనేక భాషల్లోకి అనువాదమై ప్రాచుర్యం పొందింది. సామాన్యుల నుంచి విద్వాంసులు, విప్లవకారులు వరకు లక్షల మందిలో స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని ఐక్యతను ఏక నినాదంతో ముందుకు సాగేలా చేసింది. దేశ వ్యాప్తంగా స్వరాజ్య కాంక్ష , స్ఫూర్తి రగిలించిన గేయం వందేమాతరం తెల్లదొరలను తరిమి కొట్టేలా వందేమాతరం ఓ మంత్రంలా పని చేసిందని దేశ ప్రజలందరిలోను ఐక్యత పెంపొందింది. బంకించంద్ర ఛటర్జీ తీసుకున్న భూమికను నేటి తరాలకు చాటి చెప్పాలనే ఉద్దేశ్యంతోనే కేంద్ర ప్రభుత్వం 150 వసంతాల వందేమాతరం ఉత్సవాలు జరిపిస్తోంది. అందులో భాగంగా నవంబర్ 7వ తేదీ నాటికి భారత దేశంలో వందేమాతర గేయం పూర్తి చేసుకుని 150 సంవత్సరాలు ఆయన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సప్తగిరి సర్కిల్ లో జాతీయ జెండా వద్ద విద్యార్థుల మధ్యలో పూర్తి వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాస్, స్టేట్ సేల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి, మీడియా అధికార ప్రతినిధి వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

**విప్లవకారుల కొరడా దెబ్బలు తింటూ వందేమాతరం**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేమాతరం జాతీయగీతం యొక్క 150 జయంతిని 2025 నవంబర్ 7 నుండి ఒక సంవత్సరం పాటు జరుపుకోవాలని భారత ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది, ఈ సంకల్పాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా గత నెల మంకీ బాటలో పునరుద్గాటించారు. స్వాతంత్ర్య పోరాటంలో తారకమంత్రం "వందేమాతరం". ఆ వందేమాతరం గీతానికి నేటికి "150 ఏళ్ళు". పూర్తి చేసుకున్న సందర్భంగా "వందేమాతరం" జాతీయ గీతం యొక్క 150వ జయంతిని 2025 నవంబర్ 7 నుండి ఒక సంవత్సరం పాటు జరుపుకోవాలని నిర్ణయిస్తూ భారత ప్రభుత్వం నిర్ణయించారు. ఇదే సంకల్పాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కూడా గత నెల 'మన్ కీ బాత్'లో పునరుద్ఘాటించారు. బెంగాలీ విప్లవకారుల ప్రభావాన్ని తగ్గించడం హిందూ-ముస్లింల మధ్య విభజన సృష్టించడం ఈ వంగ-భంగ పథకం యొక్క ఉద్దేశాలు. విభజనకు ముందే, దూరదృష్టి గల నాయకులు ఆగస్టు 7, 1905న కలకత్తా టౌన్ హాల్‌లో ఒక సభను ఏర్పాటు చేసారు. ఆ సభకు హాజరైన ప్రతి ఒక్క వ్యక్తి ఒక్క "వందేమాతరం" అనే పదాలను మాత్రమే నినదించారు. అక్టోబర్ 16న నిర్వహించిన జాతీయ బ్లాక్ డే సందర్భంగా, ఆనంద్ మోహన్ బసు, సురేంద్ర నాథ్ బెనర్జీ నాయకత్వంలో, కలకత్తాలోని సెంట్రల్ మైదాన్‌లో 50 వేల మంది ప్రజలు 3.5 కిలోమీటర్ల మేర వందేమాతరం అని నినదిస్తూ, చెప్పులు లేకుండా నడిచారు. మన్మథ్ నాథ్ మిత్రా నాయకత్వంలో "వందేమాతరం సంప్రదాయం" ఏర్పడింది. ఆంగ్లేయులు విధించిన శిక్షకు నిరసనగా, ఒక యువకుడు 500 సార్లు వందేమాతరం అని వ్రాసాడు. విప్లవకారులు కొరడా దెబ్బలు తింటూ కూడా వందేమాతరం అని పలికారు. ఇలాంటి ఎన్నో సంఘటనల కారణంగా ఆంగ్లేయులు వందేమాతరం నినాదంపైనే నిషేధం విధించారు,నాగ్‌పూర్‌లోని నీల్ సిటీ పాఠశాల తనిఖీకి వచ్చిన ఆంగ్ల ఇన్‌స్పెక్టర్‌కు సంఘ్ వ్యవస్థాపకులు డా. హెడ్గేవార్ వందేమాతరంతో స్వాగతం పలికారు. ఈ కారణాలన్నింటి వల్ల వందేమాతరం స్వాతంత్ర్య పిపాసులకు మంత్రంగా మారింది. రాయ్ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా వందేమాతరం అని నినదిస్తూ వారి లాఠీ దెబ్బలను భరించారు. దానితో వందేమాతరం గీతం ఆనందమఠం నుండి వెలువడి,దేశం మొత్తానికి స్వాతంత్ర్యకాంక్షతో పాటు స్వదేశీ మంత్రంగా మారింది. ఆంగ్లేయుల కుట్రలు కూడా ఒక్కొక్కటే వెలుగుచూడడం మొదలైంది.

**గొప్ప దేశభక్తుడు విష్ణు దిగంబర్ పలుస్కర్**

1923లో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో, అప్పటి అధ్యక్షుడు మహ్మద్ అలీ,ఇస్లాంలో విగ్రహారాధన, సంగీతం ఆమోదయోగ్యం కాదని చెప్తూ వందేమాతరం గానాన్ని వ్యతిరేకించారు. అయితే, బద్రుద్దీన్ తయ్యబ్, మహ్మద్ రహీమతుల్లా సయాని, నవాబ్ సయ్యద్ మహ్మద్ బహదూర్, డాక్టర్ ఎం.ఎ. అన్సారీ వంటి ముస్లిం అధ్యక్షులు ఎప్పుడూ వందేమాతరాన్ని వ్యతిరేకించలేదు. 1915 నుండి నిరంతరం వందేమాతరాన్ని ఆలపిస్తూ వచ్చిన గొప్ప దేశభక్తుడైన విష్ణు దిగంబర్ పలుస్కర్, ఇది ఏ ఒక్క వ్యక్తి యొక్క స్వంత వేదిక కాదు, కాంగ్రెస్ వేదిక అని చెప్పి, వందేమాతరాన్ని సంపూర్ణంగా ఆలపించారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వందేమాతర గీతంలో రెండు చరణాలు మాత్రమే పాడాలని, అంతేకాకుండా అవసరమైతే దానికి బదులుగా మరోక గీతాన్ని కూడా జాతీయగీతంగా పాడవచ్చు అని ఒక లేఖ ద్వారా తెలియజేశారు. దేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, జనవరి 24, 1950న వందేమాతరం, జనగణమన రెండింటికీ జాతీయగీతం గౌరవాన్ని ఇచ్చి ధన్యులయ్యారు. సమావేశం ముగింపులో అందరూ వందేమాతరం అని పలుకుతూ పరస్పరం అభినందించుకున్నారు. నవంబర్ 7వ తేదీ యావద్భారతదేశం మొత్తం ఆనందం, ఉత్సాహం , శ్రద్ధాభక్తులతో జాతీయ గీతం అయిన పూర్తి వందేమాతరాన్ని పాడుదాం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, మారుతి గోవింద్ ప్రసాద్, మండల అధ్యక్షులు లక్ష్మణ్, చిట్యాల రాజేష్, తరుణ్, పవన్ దర్శన్, మల్లికా, సీనియర్ నాయకులు అల్లాడి రామచంద్రయ్య, దేవి రెడ్డి లక్ష్మీదేవి, రత్నమయ్య, తేజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నంద్యాలలో యూరాలజీ వైద్యుల రాష్ట్ర స్థాయి సదస్సు

**నవంబర్ 8,9వ తేదీలలో రెండు రోజులపాటు వైద్య వైజ్ఞానిక సదస్సు నిర్వహణ**

**ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల సంయుక్త సదస్సు**

**నంద్యాల జిల్లా, కర్నూలు జిల్లా యూరాలజీ సంఘాల సంయుక్త నిర్వహణ**



రాష్ట్రస్థాయి యూరాలజీ వైద్య వైజ్ఞానిక సదస్సు వివరాల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఐ ఎం ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, సదస్సు నిర్వాహక కార్యదర్శి డాక్టర్ భార్గవ వర్ధన్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ జై బాబు రెడ్డి, కమిటీ సభ్యులు డాక్టర్ దాసరి రమేష్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి.

**నంద్యాల బ్యూరో, నవంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల యూరాలజీ వైద్యుల సంఘం,కర్నూలు యూరాలజీ వైద్యుల సంఘం సంయుక్త నిర్వహణలో రెండు తెలుగు రాష్ట్రాల 37 వ వార్షిక యూరాలజీ వైద్యుల వైజ్ఞానిక సదస్సు ఈనెల 8,9 వ తేదీలలో నంద్యాలలో సౌజన్య కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహక కార్యదర్శి నంద్యాల కు చెందిన యూరాలజీ వైద్య నిపుణులు డాక్టర్ భార్గవ వర్ధన్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ తో కలిసి శుక్రవారం స్థానిక ఐఎంఏ కార్యాలయంలో సదస్సు వివరాల పుస్తకాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సదస్సు నిర్వాహక కమిటీ కోశాధికారి డాక్టర్ జై బాబు రెడ్డి,నిర్వాహక కమిటీ సభ్యులు డాక్టర్ దాసరి రమేష్,డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి సదస్సు నిర్వాహక కార్యదర్శి డాక్టర్ భార్గవ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో ప్రతిష్టాత్మకమైన రెండు తెలుగు రాష్ట్రాల సంయుక్త రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య,కార్యదర్శి డాక్టర్ భార్గవ వర్ధన్ రెడ్డి, తెలుగు రాష్ట్రాల యూరాలజీ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్,కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో జరిగే సదస్సులో రెండు తెలుగు రాష్ట్రాలు,దేశంలోని వివిధ నగరాలకు చెందిన 25 మంది ప్రముఖ యూరాలజీ నిపుణులు వివిధ అంశాలపై సదస్సులో ప్రసంగిస్తారని, యూరాలజీ విభాగ పీజీ విద్యార్థులు పరిశోధన పత్రాలు సమర్పిస్తారని, చికిత్సా విధానాలపై చర్చా గోష్టులు నిర్వహిస్తామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 300 మంది యూరాలజీ వైద్య నిపుణులు ఈ సదస్సులో ప్రతినిధులుగా నమోదు చేసుకుని పాల్గొంటున్నారని తెలిపారు. శనివారం సాయంత్రం నాలుగు గంటలకు సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇందులో దక్షిణ భారత యూరాలజీ వైద్యుల సంఘం కార్యదర్శి డాక్టర్ చంద్రమోహన్, ఉస్మానియా ఆసుపత్రి విశ్రాంత సూపరింటెండెంట్,తెలుగు రాష్ట్రాలలో యూరాలజీ విభాగ ఆద్యులు డాక్టర్ విక్రమసింహారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అతిథులుగా పాల్గొని సదస్సు ప్రారంభిస్తారని తెలిపారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ యూరాలజీ విభాగంలో వచ్చిన ఆధునిక వైద్య విధానాలపై,వినియోగంలోకి వచ్చిన అత్యంత ఆధునిక పరికరాల గురించి యూరాలజీ చికిత్సలు అందిస్తున్న వైద్యులకు అవగాహన కల్పించడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యమన్నారు. తద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ఈ సదస్సులు దోహదం చేస్తాయన్నారు. నంద్యాలలో మొట్టమొదటిసారిగా ఒక సూపర్ స్పెషాలిటీ విభాగం రెండు తెలుగు రాష్ట్రాల రాష్ట్రస్థాయి వైద్య వైజ్ఞానిక సదస్సు నిర్వహించడం నంద్యాల వైద్యులకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసరి రమేష్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సంగ్రామ విజయ గీతిక వందేమాతరం.




**నంద్యాల బ్యూరో, నవంబర్ 7,(రిపబ్లిక్ న్యూస్):**స్థానిక పద్మావతి నగర్ లో న్యూక్లియస్ జూనియర్ కళాశాలలో వందేమాతరం 150వ వసంతాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కళాశాల కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి ,ముఖ్య వక్తగా డాక్టర్ ఉదయ్ శంకర్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు .స్వాతంత్ర్య సంగ్రామ పోరాటంలో పాల్గొన్న నాయకుల జీవిత చరిత్రలు వందేమాతరం గేయం రాయడానికి గల కారణాలు వందేమాతరం అనే నినాదముతో స్వాతంత్ర్య సమరయోధులు ముందుకు సాగారని దేశం యొక్క గొప్పతనాన్ని దేశభక్తి గురించి విద్యార్థులకు తెలియజేశారు . అలాగే డాక్టర్ మహేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ బంకిం చంద్రఛటర్జీ రాసిన వందేమాతరం గేయం యొక్క భావాన్ని వివరించారు. కళాశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ పిల్లలలో దేశభక్తి భావాలు కలగాలని దేశ అభివృద్ధికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు కొప్పుల ప్రసాద్ వందేమాతరంపై రాసిన కవితను ఆలపించారు. సంస్కృత పండితుడు ప్రసాద్, అన్నెం శ్రీనివాసరెడ్డి, రాంప్రసాద్ ,కళాశాల లెక్చరర్స్, విద్యార్థినీ, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర ఉద్యమంలో భారత జాతిని ఏకం చేసిన వందేమాతరం గేయం.





**నంద్యాల బ్యూరో, నవంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):** భారత స్వాతంత్ర ఉద్యమంలో భారతజాతిని వందేమాతరం గీతం ప్రజలందరినీ ఏకతాటిపై నిలిపిందని భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కసెట్టి చంద్రశేఖర్ అన్నారు. వందేమాతరం 150వ జయంతి సందర్భంగా నంద్యాల జిల్లా కొత్తపల్లి గ్రామం శ్రీ శారదా పీఠం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల చేత వందేమాతర గేయాన్ని పాడించి వందేమాతరం గొప్పతనాన్ని వారికి తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కూరాకు భరత్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి రైతుల ఖాతాల్లో రూ.10 కోట్లు జమ

### మిగిలిన రూ.8 కోట్లు త్వరలోనే -కలెక్టర్ డా. ఏ. సిరి




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 7)**
మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన ఉల్లి పంటకు సంబంధించి రూ.10 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని, మిగిలిన రూ.8 కోట్ల రూపాయల మొత్తాన్ని కూడా త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు.రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం కోసం వివిధ పథకాల అమలులో ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తోందని ఆమె పేర్కొన్నారు.రైతు సేవా కేంద్రాల ద్వారా మంగళ, బుధ వారాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించి, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించే చర్యలు చేపట్టామన్నారు.కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు జరుగుతోందని, తేమ శాతం 13%-%14 శాతం ఉన్నప్పటికీ కొనుగోలు చేసేలా మిల్లులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ డా. ఏ. సిరి వివరించారు.
జిల్లాలో వలసలను నివారించేందుకు ఉపాధి హామీ పనులను విస్తృతంగా అమలు చేస్తున్నామని, వలసలు వెళ్ళే కుటుంబాల విద్యార్థుల కోసం సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
వెల్దుర్తి మండలంలోని బ్రహ్మగుండం క్షేత్రంలో దేవాదాయ శాఖ భూమిలో ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా మండపం నిర్మించి, ఆ సొమ్మును దేవాలయం అభివృద్ధికి వినియోగించకపోవడంపై వెంటనే విచారణ చేయాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌కు కలెక్టర్. డా. ఏ. సిరి ఆదేశాలు జారీ చేశారు.
అలాగే తుంగభద్ర హొస్పేట్ డ్యామ్‌లోని 30 గేట్ల మరమ్మతులు జరుగుతున్నందున ఖరీఫ్, త్రాగు నీటికి మాత్రమే నీరు విడుదల చేసి, రబీ పంటకు నీరు ఇవ్వలేమని బోర్డు అధికారులు తెలియజేసిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు కలెక్టర్ తెలిపారు.

## గడివేముల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ జావళి



**నంద్యాల క్రైం, నవంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):**
సబ్ డివిజన్ పాణ్యం సర్కిల్ పరిధిలోని గడివేముల పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా ఏఎస్పీ ఎం.జావళి ఆల్ఫోన్స్ తనిఖీ చేశారు. స్టేషన్ వద్దకు రాగానే గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి గౌరవ వందనంతో స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ గడివేముల పోలీసుస్టేషన్ ప్రాంగణం, లాక్‌అప్స్, రికార్డులు, ప్రాపర్టీ స్టోరేజ్ రూమ్, కేస్ డైరీ ఫైళ్లను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణలో మరింత క్రమశిక్షణ, పారదర్శకత, ప్రజా సేవా దృక్పథంతో పని చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో శుభ్రత, రికార్డుల నిర్వహణ, సాంకేతిక వనరుల వినియోగం, ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా గ్రామాలను సందర్శిస్తూ శాంతి భద్రతలపై, సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కేసుల పెండెన్సీ తగ్గించాలి. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పెంచాలి. ప్రాపర్టీ కేసుల్లో రికవరీ సాధించాలి. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కృషి చేయాలని సుచించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధి హామీ, సాగునీటి రంగాలపై ప్రత్యేక దృష్టి సారించండి

**హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా చెరువులకు నీటిని నింపండి -జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఎర్రబోతుల పాపిరెడ్డి**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):**
ఉపాధి హామీ పథకం కింద పనులు లేని వారందరికీ ఉపాధి కల్పిస్తూ, రైతులకు ప్రయోజనకరమైన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఎర్రబోతుల పాపిరెడ్డి సంబంధిత అధికారులను సూచించారు. శుక్రవారం కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఉమ్మడి కర్నూలు%-%నంద్యాల జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, కర్నూలు జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కో-ఆప్షన్ సభ్యులు మరియు ఉమ్మడి జిల్లాల ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం కింద పనులు లేని వారందరికీ ఉపాధి కల్పించాలన్నారు. రైతుల పొలాలకు రహదారులు, కాలువల పూడికతీత పనులు వంటి రైతులకు ప్రయోజనకరమైన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అవుకు రిజర్వాయర్‌లో 4 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉన్నప్పటికీ, ప్రస్తుతం కేవలం 2.5 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉన్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అండర్ కాంక్రీట్ పనులను వేగవంతం చేసి పూర్తిచేసి, పూర్తి సామర్థ్యంతో నీటిని నింపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అలాగే హంద్రీ%-%నీవా ప్రధాన కాలువ నుండి ఇంకా 45 చెరువులకు నీరు నింపాల్సి ఉందని, వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఎన్హెచ్%-%340సి హైవే నిర్మాణం కారణంగా బ్రాహ్మణకొట్కూరు%-%దిగువపాడు ప్రాంత రైతుల దాదాపు 2,500 ఎకరాల పొలాలకు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సభ్యులు అడిగిన ప్రశ్నకు, తగిన పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మిడ్తూరు మండలం జెడ్పీటీసీ సూచించిన జలకనూరు, మద్దిలేరు వాగు మరమ్మత్తుల కోసం రూ.44 లక్షలు మంజూరు చేయబడ్డాయని వివరించారు. మొక్కజొన్న, వరి పంటల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో, ఇప్పటివరకు 67 వేల హెక్టార్ల వరి, 65 వేల హెక్టార్ల మొక్కజొన్న సాగు జరిగిందని, అందులో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కోతకు వచ్చినప్పటికీ, అధిక తేమ శాతం కారణంగా 30 మెట్రిక్ టన్నులు పాడవ్వడం జరిగిందని తెలిపారు. మొంథా తుఫాను ప్రభావంతో 11,448 హెక్టార్ల పంట దెబ్బతిన్నదని, అందులో 4,297 హెక్టార్ల మొక్కజొన్న, 6,384 హెక్టార్ల వరి పంటలు నష్టపోయాయని చెప్పారు. సంబంధిత వివరాలతో నష్టపరిహార నిమిత్తం సంపూర్ణ నివేదికను ప్రభుత్వానికి సమర్పించామని కలెక్టర్ తెలిపారు. ఎన్డిఎల్%-%9 రకం వరి పంట సాగు చేసిన రైతులు తేమ తగ్గిన తర్వాత ప్రభుత్వ మద్దతు ధరకంటే ఎక్కువ ధరకు విక్రయించే అవకాశం ఉందని, రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. బ్రాహ్మణకొట్కూరు%-%వడ్డెమాను రహదారిపై హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు పూడికను రోడ్డుపై వేసి రాకపోకలకు ఆటంకం కలిగించారని, సంయుక్త తనిఖీలు జరిపి తక్షణ పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.కౌలు రైతులకు నష్టపరిహారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తుఫాను కారణంగా పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా నష్టపరిహారం అందించాలన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రభుత్వం విడుదల చేసే నష్టపరిహారం కౌలు రైతులకు కూడా అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన అంశాలు.2025%-%26 ఆర్థిక సంవత్సరానికి కర్నూలు జిల్లా ప్రజా పరిషత్తు సాధారణ నిధుల నుంచి వివిధ కాంపోనెంట్ల క్రింద 137 పనులు రూ.586.03 లక్షల అంచనాతో ఆమోదం పొందాయి.ఆత్మకూరు మండలం సున్నిపెంట గ్రామ పంచాయతీ క్లాప్ మిత్రులకు 7 నెలల వేతనాల కోసం రూ.16.80 లక్షలు విడుదల చేయడానికి ఆమోదం లభించింది.2024%-%25 ఆర్థిక సంవత్సరంలో గడువు ముగిసిన 77 పనులు (రూ.352.35 లక్షల విలువైనవి) రద్దు చేయబడ్డాయి.జిల్లాలోని 59 సి.పి.డబ్ల్యూయస్ పథకాలు టెండర్ ప్రక్రియ పూర్తయి కొనసాగుతున్నాయి.జిల్లా పరిషత్తు నూతన భవనంలో లిఫ్ట్ సదుపాయం కల్పించేందుకు రూ.25 లక్షలు 15వ ఆర్థిక సంఘ నిధుల నుండి మంజూరయ్యాయి.

# విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం

## నిర్వహించిన నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి, నంద్యాల లయన్స్ క్లబ్.

**ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ -400 మంది రోగులకు ఉచిత సేవలు**

**ఉచిత సేవలు అందించిన వైద్యులు నెరవాటి వినోద్,నెరవాటి అరుణకుమారి,సుమన్ కుమార్,ఫాతిమా బి, దేవేంద్ర నాయక్.**

**లక్ష రూపాయల విలువైన ఉచిత పరీక్షలు. - లక్ష రూపాయల విలువైన ఉచిత మందుల పంపిణీ**



వైద్య శిబిరంలో ఉచిత మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ వినోద్.

నంద్యాల బ్యూరో, నవంబర్ 7,(రిపబ్లిక్ న్యూస్):
శుక్రవారం స్థానిక పద్మావతి నగర్ లో ఉన్న నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది.నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ నెరవాటి వినోద్, డాక్టర్ నెరవాటి అరుణ కుమారిల నిర్వహణలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ప్రముఖ వ్యాపారవేత్త నెరవాటి సత్యనారాయణ, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నెరవాటి వినోద్,డాక్టర్ నెరవాటి అరుణ కుమారి మాట్లాడుతూ తమ నెరవాటి ఆసుపత్రి రెండు దశాబ్దాలుగా గాంధీ చౌక్ లో సేవలు అందించి ఇటీవల పద్మావతి నగర్ లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించి ప్రారంభించామని, ఆసుపత్రి స్థాపించి 21 సంవత్సరాలు ఆయన సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ సహకారంతో ఈరోజు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరంలో చెవి ముక్కు గొంతు సంతానలేమి స్త్రీ వ్యాధులు, గర్భిణీ స్త్రీలు, ఎముకలు కీళు ,, బిపి, షుగర్ వంటి జనరల్ మెడిసిన్ విభాగాలలో తమతో పాటు డాక్టర్లు సుమన్ కుమార్ ఫాతిమా బి దేవేంద్ర నాయక్ వైద్య సేవలు అందించామన్నారు. శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆసుపత్రి వైద్యులు వినోద్ కుమార్, అరుణకుమారి, సుమన్ కుమార్, ఫాతిమా బి దేవేంద్ర నాయక్ లు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ ఆసుపత్రిలో వర్టిగో,అలర్జీ ప్రత్యేక క్లినిక్ లు కూడా ఇటీవల ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని ప్రశంసించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త నెరవాటి సత్యనారాయణ,నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, జోన్ చైర్మన్ నిజాముద్దీన్,కోశాధికారి అమిదేల జనార్ధన్, డాక్టర్ నెరవాటి గగన్, ఆడియాలజిస్ట్ వినయ్, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిబిరంలో 400 మంది రోగులను వైద్యులు పరీక్షించి అవసరమైన వారికి లక్ష రూపాయల విలువైన వినికిడి పరీక్షలు,ఎముకల సాంద్రత పరీక్షలు,అల్ట్రా సౌండ్ స్కానింగ్,రక్త పరీక్షలు ఉచితంగా చేసి, అవసరమైన వారికి మొత్తం లక్ష రూపాయల విలువైన మందులను పంపిణీ చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# యావత్ భారతాన్ని ఏకం చేసిన "వందేమాతరం"

## అదనపు కలెక్టర్ నగేష్ -కలెక్టరేట్ కార్యాలయంలో సామూహిక వందేమాతర గీతాలాపన







**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7 ( రిపబ్లిక్ న్యూస్ )**
శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్ఓ భుజంగరావు, కలెక్టరేట్ ఏవో యూనస్, డీఈఓ రాధా కిషన్, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఇతర జిల్లా అధికారులు సిబ్బందితో కలసి ఉదయం 10.00 గంటలకు "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యావత్ భారతాన్ని ఏకం చేసి భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం "వందేమాతరం" అన్నారు.ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయం జిల్లా అధికారులు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మోహన్ రావు పేటలో వందేమాతరం గీత ఆలాపన




**కోరుట్ల టౌన్, నవంబర్ 07 (రిపబ్లిక్ న్యూస్)** వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, గీత రచయిత బంకిమ్ చంద్ర చటర్జీని స్మరించుకుంటూ మోహన్ రావు పేట గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం వందేమాతరం గీత ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, పాల్గొని దేశభక్తి నినాదాలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరికెళ్ళ నరేష్, తుపాకుల రాజేశం, పూదరి నర్సయ్య, సంద మహేష్, జాగర్ల మహేష్, జాగర్ల రెడ్డి, పత్తిపాక రాజు, గుండవేణి రాజలింగం, ఆది ఎర్ర మల్లయ్య, డాక్టర్. మల్లేశం, కోటే లింగం, సట్ట రాజం, శివనూరి లింగం, కారోబార్, రంగు రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి, నవీన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బషీరాబాద్ నుండి శబరిమలై పాదయాత్ర చేపట్టిన స్వాములు





**బషీరాబాద్ నవంబర్ 7 ( ప్రజా రిపబ్లిక్ )**
అయ్యప్ప భక్తులు సాయిలు గురు స్వామి సమక్షంలో శబరిమలై పాదయాత్రను ప్రారంభించారు. శనివారం బషీరాబాద్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఇరుముడి కార్యక్రమాలు చేపట్టినా అనంతరం మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్ ఆశీర్వాదం తీసుకొని భక్తిశ్రద్ధలతో స్వామియే శరణమయ్యప్ప అనే నినాదాలతో స్వాములు శబరిమలైకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో స్వాములు చందర్ గురుస్వామి, సునీల్ గురు స్వామి, లింగస్వామి, రాఘవేంద్ర స్వామి, అనికేత్ స్వామి తదితరులు పాదయాత్రలో ఉన్నారు

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన కోరుట్ల మండల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్**



**కోరుట్ల టౌన్, నవంబర్ 07 (రిపబ్లిక్ న్యూస్)** ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టం జరిగిన కోరుట్ల మండల రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఇటీవల అకాల వర్షంతో (తుఫాన్) నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కోరుట్ల మండలంలోని ఐలాపూర్, చిన్న మెట్పల్లి, ఎకిన్ పూర్, ధర్మారం గ్రామాలలో శుక్రవారం మానుక ప్రవీణ్ కుమార్ రైతులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను ఆదుకొని ఎకరానికి నష్టపోయిన రైతులకు 50,000 చెల్లించాలని, చెడిపోయిన మక్కలు, వరిని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసి రైతు లేనిదే రాజ్యం లేదు అన్న నినాదం ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్ లు వెంటనే స్పందించి కోరుట్ల నియోజకవర్గంలోని నష్టపోయిన రైతులందరినీ ఆదుకొని అన్ని విధాలుగా సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహాదేవ్, శ్రీనివాస్, బాలే మారుతి, విజయ్ కుమార్, యువత నాయకులు సిద్దు, విష్ణు, ఫిరోజ్ అలాగే రైతులు ఏలేటి అన్వేష్ ఏలేటి నారాయణ వెల్మ సతీష్, ఆర్మూరు గంగారెడ్డి నరేష్, స్పర్శ బాదం లక్ష్మణ్, వెల్మ సంతోష్, గడ్డం రాజారెడ్డి, రెబ్బాష్ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్కౌట్స్ - గైడ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ




**మెదక్ జిల్లా ప్రతినిది**
**నవంబర్ 7 ( రిపబ్లిక్ న్యూస్)**
కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ గారు మెదక్ జిల్లా DEO రాధాకిషన్ MJP బీసీ గురుకులాల మెదక్ జిల్లా RCO J.రాజేశం DSO రాజిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ర్యాలీ మెదక్ పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి రాందాస్ చౌరస్తా వరకు జరిగింది.తర్వాత మహాత్మా జ్యోతిభాపూలే బీసీ గురుకుల పాఠశాలలో స్కౌట్స్ – గైడ్స్ విద్యార్థులకు క్యాంపింగ్ టెస్ట్ జరుపగా విద్యార్థులు వేసిన గూడారాలను పరిశీలించి స్కౌట్స్ గైడ్స్ శిక్షణలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెదక్ జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ మహేందర్ సర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ ప్రధానం చేశారు.కార్యక్రమంలో డిస్టెక్ట్ రేంజర్స్ కమిషనర్ శ్రీజన డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ ఇప్ప రాజేందర్ డిస్టెక్ట్ DOC లు తలారి నాగరాజు బట్టి జ్యోత్స DTC కుల్ల మహిపాల్ ,స్కౌట్స్ మాస్టర్స్ గైడ్ మాస్టర్స్,లైబ్రేరియన్ బుర్ర సంతోష్ ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వ్యాపారంగా విద్యార్థి పాఠశాలలు అవతరించాయి



**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 7( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ నియోజకవర్గం లో అనేక ప్రైవేటు విద్యాసంస్థలు వెలుగులోకి వస్తా ఉన్నాయి అసలు విద్యాసంస్థలు నిజానికి విద్య నేర్చుకొని విద్యను అభ్యసించి మానసిక ఉల్లాసంతో ఆటలతో పాటు పాటలు గేమ్స్ అనేక కార్యక్రమాలతో కూడుకున్న విద్యారంగాన్ని ఈ రోజుల్లో అనేకంగా విస్తరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు ఒక్కొక్క పాఠశాలకు కనీసం పిల్లలు ఆడుకోవడానికి ఆటస్థలం ఉండదు బస్సులు పార్కు చేయడానికి పార్కు స్థలం ఉండదు రోడ్డు మీదనే పాఠశాల ఉంటది వచ్చిపోయే టైంలో ఇక్కడ ఏం ప్రమాదం జరుగుతుందో అనే ఆలోచనలో విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు స్కూలుకు వెళ్ళిన నుంచి ఇంటికి వచ్చేవరకు ప్రాణం అరిచేతిలో పెట్టుకొని ఉండాల్సిన పరిస్థితులు దాపరిచినాయి ఈ వ్యవస్థకు ఇక్కడ నాది పలుకుతది సరియైన సదుపాయాలు లేని పాఠశాలను రద్దుచేసి సౌకర్యాలు ఉన్నటువంటి పాఠశాలకు పర్మిషన్లు ఇస్తూ అధికారులు నిజాయితీగా పనిచేసి నిరూపించినప్పుడే పాఠశాలల యాజమాన్యాలు అన్ని రకాల సదుపాయాలు సమకూరుస్తూ విద్యార్థులకు అటు తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన మండల విద్యాధికారులపై ఉంటుందని స్పష్టం చేస్తూ వెంటనే బస్సులకు ఫిట్నెస్ లేకుండా డ్రైవర్ లైసెన్సు లేకుండా బస్సులు నడిపే వారు చాలామంది ఉన్నారు వారిని ప్రైవేటు పాఠశాలలో బస్సులు నడిపిస్తున్న డ్రైవర్లు యాజమాన్య నిర్లక్ష్యాలను తొలగించే విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని గుర్తింపు లేనటువంటి విద్యాసంస్థలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

# రాయికల్ పట్టణ సమస్యలపై బీజెపి నాయకుల రాస్తారోకో నిరసన



**రాయికల్ పట్టణం, నవంబర్ 07,( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని వీధి కుక్కల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నారని ప్రాణభయంతో ఆందోళన చెందుతున్నారని రోజురోజుకి కుక్కలు వేల సంఖ్యలో పెరగడం వలన పాదచారులను ముఖ్యంగా చిన్నపిల్లలను ఇటీవల పట్టణంలోని వివిధ వార్డులలో 35 మందికి పైగా కుక్క కాటుకు గురి అయినారు. ఈ కుక్కల వలన రేబిస్ వ్యాధులు సోకి పట్టణ ప్రజలు హాస్పిటల్ బాట పట్టాల్సి వస్తోందని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించకపోగా అధికారుల అలసత్వంతో పట్టణంలోని సమస్యలు ఎక్కడికి అక్కడే ఉన్నాయని ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని మున్సిపల్ అధికారులకి విన్నవించినా స్పందన లేదని అధికార పార్టీ నిర్లక్ష్యంతో ప్రజలకు రక్షణ లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాలనను గాలికి వదిలేయడంతో మున్సిపల్ అధికారుల అవగాహన లేమితో ప్రజల సమస్యలు ఎక్కడికి అక్కడే ఉన్నాయని పట్టణంలోని వివిధ వార్డుల సమస్యలను మున్సిపల్ అధికారుల ముందు ఉంచి భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపల్ ఆఫీస్ ముందు జగిత్యాల ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు.ఇట్టి కార్యమంలో రాయికల్ పట్టణ బీజేపి అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు కునారపు భూమేష్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు ఎల్లాగౌడ్, అల్లె నర్సయ్య, బీజేపి నాయకులు కల్లెడ ధర్మపురి, సామల్ల సతీష్, బొడుగం శ్రీకాంత్, దాసరి రవి, అందె శంకర్, బూర్ల గోపి, శ్రీగద్దే సుమన్, మచ్చ శంకర్, మచ్చ గంగరాజం, వాసం నర్సయ్య, మామిడాల రాజేష్, కాయితి గంగాధర్, లచ్చన్న, పరాంకుశం వెంకటాద్రి, తాటిపాముల రాజశేఖర్, సాయి కుమార్,ఐటి సెల్ కన్వీనర్ కట్కం కిషోర్ కార్యకర్తలు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొనటం జరిగింది.

# నేలకొరిగిన పంట



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7( రిపబ్లిక్ న్యూస్))**
ఆరు కాలం వాననక ఎండ ముల్లనక ప్రాణాన్ని అరిచేతిలో పెట్టుకొని కడుపునిండా మూడు పూటలా తిండి తింటాం అనే ఆశతోని రైతన్నల ఘోష అతి భారీ వర్షాల కారణంగా గోస ఎలా పోస్తున్నారు ఇది ఇలా ఉంటే పండిన పంటకు సరైన గిట్టుబాటు ధరలు లేక పండించిన ధాన్యం కొనుగోలు కాక ఈ దేశానికే అన్నం పెట్టే రైతన్న గోస ఎవరికి కనబడడం లేదు అధికారులు స్పందిస్తూభారీ వర్షాలకు నష్టపరిహారం చెల్లిస్తూ సరైన సమయానికి పండించిన వరి ధానాన్ని కొనుగోలు చేసి వారి యొక్క ఖాతాలలో డబ్బులు తొందరగా పడే విధంగా చర్యలు చేపట్టే విధంగా అధికారులు ఆదేశాలు ఇవ్వాలని ప్రజల యొక్క విజ్ఞప్తి

## రామాజీపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక



**రాయికల్ పట్టణం, నవంబర్ 07, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాస్థాయి 100 మీటర్స్ 200 మీటర్స్ రన్నింగ్ పోటీలకు ఎంపికైనజగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామోజీపేట్ విద్యార్థులు భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ మండల స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటిన రామాజీపేట విద్యార్థినీలు గుర్రం అలేఖ్య గోల్డ్ మెడల్ 100 మీటర్లు 200 మీటర్ల పరుగులో సాధించడం జరిగింది గుర్రం నందిని డిస్కస్ త్రోలో మొదటి బహుమతి, దీపక్ హై జంప్ ద్వితీయ స్థానం సాధించడం జరిగింది విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ గారు వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు

# రాయికల్ సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద వందేమాతర గీతం ఆలపించిన పట్టణ బిజెపి నాయకులు



**రాయికల్ పట్టణం,నవంబర్ 07, ( రిపబ్లిక్ న్యూస్ )** భారత స్వాతంత్ర ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన గీతం వందేమాతరం అట్టి వందేమాతర గీతం నేటికి 150 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ బిజెపి నాయకులు సర్దార్ వల్లభ భాయ్ పటేల్ విగ్రహం వద్ద సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించి గేయ రచయిత అయిన బంకించంద్ర చటర్జీ సేవలను గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యమంలో రాయికల్ పట్టణ బీజేపి అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు కునారపు భూమేష్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు ఎల్లగౌడ్,అల్లె నర్సయ్య, బీజేపి నాయకులు కల్లెడ ధర్మపురి, సామల్ల సతీష్, బొడుగం శ్రీకాంత్, దాసరి రవి, అందె శంకర్, బూర్ల గోపి, శ్రీగద్దే సుమన్, మచ్చ శంకర్, మచ్చ గంగరాజం, వాసం నర్సయ్య, కాయితి గంగాధర్, లచ్చన్న, తాటిపాముల రాజశేఖర్, ఐటి సెల్ కన్వీనర్ కట్కం కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల ఆర్టీసీ డిఎం కల్పనా ను రాయికల్ మున్సిపల్ మాజీ చైర్మన్ హనుమాన్లు శాలువతో సత్కరించారు

**రాయికల్ పట్టణం,నవంబర్ 07, ( రిపబ్లిక్ న్యూస్)**
గత నాలుగు నెలల నుండి కొత్తపేట నైట్ ఆల్ట్ బస్సు బంద్ చేసి కొత్తగా రాయికల్ వరకు నైట్ హాల్ట్ బస్సు ఐదవ తేదీ రాత్రి నుండీ ప్రారంభించారు జగిత్యాలపాత బస్సు స్టాండ్ నుండీ 9.30నిముషాలకు బయలు దేరి రాయికల్ కు 10గంటలవరకు చేరుకొని ఉదయము 5గంటలకు రాయికల్ నుండీ బయలు దేరి 5.30 జగిత్యాల చేరుకుంటు%శీ%ది
జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణం కు నైట్ హాల్ టు బస్సు వేసినందుకు ఆర్టీసీ డిఎం కల్పన మేడం ను రాయికల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హనుమాన్లు మున్సిపల్ మాజీ కో ఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు
కొన్ని రోజుల ముందు నుండి జగిత్యాల్ రాయికల్ కొత్తపేట్ బస్సు నడుస్తుంది అది బంద్ అయి దాదాపు నాలుగు నేలాలు కావచ్చు పట్టణాలకు పోయే ప్రజలకు



తీవ్ర ఇబ్బంది ఎదురు అయి%శీ%ది రాత్రిపూట బస్సు రాయికల్ పట్టణం కు నడుపుతున్నందుకు జగిత్యాల ఆర్టీసీ డిఎం కల్పనా మేడం ను శాలువాతో సత్కరించారు రాయికల్ పట్టణంకు రాయికల్ రాత్రిపూట బస్సు వల్ల రాయికల్ మండల ప్రజలందరికీ చాలా లాభమైందని చుట్టుపక్క పట్టణాల నుండి వచ్చిన ప్రజలందరికీ రాత్రి బస్సు చాలా ఉపయోగపడుతుందని అలాగే హైదరాబాద్ సిటీకి వెళ్లే వారికి ఉదయం ఐదు గంటలకు బస్సు వల్ల రాయికల్ మండల ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని .. అడగగానే మాకు ముఖ్యంగా రాత్రి బస్సు ఏర్పాటుచేసి సహకరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మరియు డిపో మేనేజర్ కల్పన కు కృతజ్ఞతలు తెలిపారు ముఖ్యంగా బస్సు గురించి పూర్తి ప్రయత్నం చేసిన డాక్టర్ పిప్పాజి మహేందర్ బాబును రాయికల్ పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు
ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పిప్పోజి మహేందర్ బాబు.. పల్లికొండ గంగాధర్.. పలికి రవీందర్.. ఎలిగేటి రమేష్.. మానాల వెంకటి. బూర్ల గంగన్న.. కల్లూరి నారాయణ.. వాస్తు బ్రహ్మ మోర హనుమాన్లు అలేఖ్య పాల్గొన్నారు

# జాతీయ గేయానికి జాతీయ గీతం తో సమాన గౌరవమిచ్చారు

## యాలాల ఎస్సై విఠల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సిద్రామేశ్వర్





**యాలాల.. నవంబర్ 7. (రిపబ్లిక్ న్యూస్ ).**
బంకించంద్ర చటర్జీ రచించిన జాతీయగేయం వందేమాతరం నేటికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశ ప్రజలు దేశ వ్యాప్తంగా ప్రజా ప్రదేశాల్లో వందేమాతరం గేయాన్ని సామూహికంగా ఈ గేయ ఆలాపనలో ప్రజలు విద్యార్థులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది వైద్యులు, ఉపాధ్యాయులు, డ్రైవర్లు, దుకాణదారులు, సమాజం లోని అన్ని వర్గాలు ఈ కార్యక్రమం లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దీంట్లో భాగంగా ఈ రోజు వెందేమాతరం గేయం ను ఆలపించారు. ఈ పిలుపు మేరకు శుక్రవారం యాలాల మండల కేంద్రం లో గ్రామ ప్రజలు జాతీయ గేయం ను ఆలపించారు. ఈ సందర్భంగా యాలాల ఎస్సై విఠల్ రెడ్డి మాట్లాడుతూ ఆ సమయం లో ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి ఈ గేయం ఎంతో దోహదపడిందని అన్నారు.మరియు 1950 జనవరి 24 న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ వందేమాతరం స్వాతంత్ర్య పోరాటం లో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమన తో సమానంగా సమాన గౌరవం ఇచ్చాడని తెలిపాడు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్రామేశ్వర్ మాట్లాడుతూ ప్రజల్లో దేశం పట్ల అభిమానాన్ని భక్తిని దేశ ప్రజల గుండెల్లో ధైర్యాన్ని, కల్పించిందని అన్నాడు. ఆ కాలం లో వందేమాతరం మాతృభూమిని బలం శ్రేయస్సు కు ప్రతీకగా మార్చిందని జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించిందని కొద్ది కాలం లోనే ఈ గేయం దేశ భక్తికి శాశ్వత చిహ్నంగా, ప్రతీకగా మారిందని అన్నాడు. ఈ జాతీయ గేయాలాపనలో యాలాల తహసీల్దార్ వెంకట స్వామీ, పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, ఆటో యూనియన్ సభ్యులు జంగం యాదగిరి, దుర్కి నర్సిములు, శ్రీనివాస్, దుర్కి శివ కుమార్, కొప్పుల నర్సిములు, పల్లె శ్రీనివాస్ తదితరులు గేయాన్ని ఆలపించినవారిలో ఉన్నారు.

# బస్సు ప్రమాదంలో అనాథులైన పిల్లలకు అండగా నిలబడదాం

## భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూ .రమేష్ కుమార్ -చిన్నారులకు రేషన్ అందజేత

**తాండూరు 7 నవంబర్ (రిపబ్లిక్ న్యూస్)**
చేవెళ్ల బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాదులైన పిల్లలకు అందరం అండగా నిలబడి లోటు తీర్చాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ అన్నారు శుక్రవారం బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులు కోల్పోయిన యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన పిల్లలకు బిజెపి నాయకులతో కలిసి యు రమేష్ కుమార్ నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ చిన్న వయసులోనే తన వాళ్లను కోల్పోయిన పిల్లలను చూస్తే ఎవరికైనా గుండె బరువెత్తుతుందని అన్నారు. ఈ పిల్లలకు మనమందరం ఉన్నామని ఒంటరి వారు కాదని వారికి అందరం భరోసా కల్పించాలని పిలుపునిచ్చారు. ఇందులో పెద్దమ్మాయికి పదవ తరగతి పరీక్షలను రాసేందుకు



ధనవంతు సహాయ అందజేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం అమ్మాయికి ఉద్యోగ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



ప్రత్యేక చోరువ చూపాలని అన్నారు . కార్యక్రమంలో బిజెపి నాయకులు కృష్ణ ముదిరాజ్, భద్రేశ్వర్, సందీప్ కుమార్ యాలల మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# గాండ్లపల్లె గ్రామానికి త్రాగునీరు వదిలే పంపు ఆపరేటర్ జె. శ్రీరాములపై దాడి హత్య ప్రయత్నం

## -దళితులకు రక్షణ కరువు

**రిపబ్లిక్ న్యూస్ -చౌడేపల్లి ప్రతినిధి**
చౌడేపల్లి మండలం దుర్గ సముద్రం పంచాయతీ గాండ్ల పల్లె గ్రామానికి చెందిన జె. అంజప్ప 06.11.2025 గురువారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో స్కూల్ దగ్గర సెల్ ఫోన్ లో గేమ్స్ ఆడుతుండగా అదే గ్రామానికి చెందిన బి . వెంకట సాయి అనే వ్యక్తి అంజప్ప పైకి ఘర్షణకు దిగి గొడవపడడం జరిగింది ఈ గొడవ గురించి తెలుసుకున్న జె. అంజప్ప వాళ్ల బాబాయ్ జె. శ్రీరాములు వాళ్లఅన్న అయిన జె. వెంకటరమణకు వాళ్ల అన్న కుమారుడు జె. ఆంజప్పకు బుద్ధి మాటలు చెప్పి దండించుకొనుచుండగా బి. వెంకట సాయి వాళ్ళ పెద్దనాన్న బి. సుబ్రహ్మణ్యం వెంకట సాయి వాళ్ళ నాన్న వెంకటరమణ వెంకట సాయి వాళ్ళ అన్న బి. అనిల్ మరియు వెంకట సాయి అందరూ కలిసి ఏకస్తులై ఒక పథకం ప్రకారం అంజప్ప వాళ్ల ఇంటి ఆవరణంలోకి వెళ్లి శ్రీరాముల పైన పడి విచక్షణారహితంగా కర్రలతో గూ టా ల తో తల పైన బలంగా కొట్టడం జరిగింది నువ్వు తక్కువ కులానికి చెందిన వాడు నువ్వు మా పైకి గొడవకు వస్తావా అని అసభ్య పదజాలంతో మాట్లాడి నిన్ను ఇప్పుడే చంపేస్తామని శ్రీరాములకు రక్త గాయాలు చేసి హత్య ప్రయత్నం జరిగింది నువ్వు ఇప్పుడే ఊరు వదిలి వెళ్ళిపో లేదంటే నిన్ను ఈ ఊరిలో బ్రతకనివ్వం అని హెచ్చరించడం జరిగింది తలకు బలమైన గాయం తగిలి తీవ్ర రక్తస్రావం అవుతున్న శ్రీరాములు ను



స్థానిక పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే హు ట హు టి న బాధితున్ని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు అక్కడ ప్రథమ చికిత్స జరిగింది మెరుగైన వైద్యం కోసం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు బాధితుడి భార్య గీత ఆమె కుటుంబ



సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి మాకు మా కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉంది మమ్మల్ని వారి నుంచి కాపాడండి మాకు న్యాయం చేయండిఅని ఎస్ ఐ నాగేశ్వర రావుకు మొరపెట్టుకున్నారు కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ మానవహారం





**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 07 రిపబ్లిక్ న్యూస్**
జాతీయ క్యాన్సర్ వ్యాధి అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ బస్టాండు లో మానవహారం నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని మోనా మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జీవన శైలిలో మార్పు తెస్తేనే క్యాన్సర్ వ్యాధికి దూరంగా ఉండవచ్చును అన్నారు. ప్లాస్టిక్ తయారు చేయబడ్డ ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. క్యాన్సర్ వ్యాధి చోకే విధానం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి, మండలంలోని సచివాలయాలు, ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 07 రిపబ్లిక్ న్యూస్ :**సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించిన త్రీ కే రన్ లో భాగంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఎస్సై నాగేశ్వరరావు పి.ఎస్.ఐ మణికంఠేశ్వర్ రెడ్డి ల ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాష్ వివిధ రంగాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్ తో పాటు మెమొంటోలను బహుమతులుగా అందించారు. అదేవిధంగా వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గీతం యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన కళ్యాణ్ భరత్



**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 07 రిపబ్లిక్ న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర వైసీపీ విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ కలిశారు. తాడేపల్లి వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన విద్యార్థి విభాగ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెదిరెడ్డి మిధున్ రెడ్డి సూచనలతో సమావేశానికి హాజరైనారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను ఏ విధంగా అడ్డుకోవాలి అని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల సమస్యల పైన ఏ విధమైన పోరాటాలు చేయాలి.అని ప్రతి విద్యార్థికి అండగా నిలవాలి అని దిశ నిర్దేశం చేసినట్లు కళ్యాణ్ భరత్ తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యార్థుల కోసం చేసినటువంటి అమ్మఒడి విద్యార్థి వన విద్యా కానుక ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు నాడు నేడు మెడికల్ కాలేజీల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలు చేశారని రాబోయే కాలంలో మరల అధికారంలోకి వచ్చాక అంతకుమించిన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. అనంతరం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి బోయకొండ గంగమ్మ చిత్రపటాన్ని అందించి ఘనంగా సత్కరించారు. వైఎస్ఆర్సిపి చిత్తూరు జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి నాగేంద్ర, విద్యార్థి నాయకుడు మల్లికార్జున చరణ్ కుమార్ తదితరులు మాజీ ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# వైఎస్సార్‌సిపి పాలనలోనే మహిళాభ్యుదయం

## - అందరిని ఆదుకుంటాం అధైర్యపడకండి-- మాజి మంత్రి పెద్దిరెడ్డి





**పుంగనూరు ప్రతినిధి నవంబర్ 07 రిపబ్లిక్ న్యూస్**
వైఎస్సార్‌సిపి అధినేత , మాజి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే మహిళల అభివృద్ధికి అగ్రస్థానం కల్పించి, వారికి గుర్తింపు ఇవ్వడం జరిగిందని , ఎవరు అధైర్యపడకండని , అందరికి అండగా ఉంటామని మాజి మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దిరెడ్డి భీమగానిపల్లె గ్రామ సమీపంలో బండిదేవన్న స్వామి ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డికి అర్చకులు, గ్రామస్తులు కలసి పూర్ణకుంభ స్వాగతంతో ఆహ్వానం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తమ సమస్యలను పెద్దిరెడ్డికి వివరించారు. ఈసందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్నికల హామిలను గాలికి వదిలేసి, అక్రమ కేసులతో వైఎస్సార్‌సిపి వారిని వేధించడం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పథకాలకు మంగళం పలికారని ఎద్దేవ చేశారు. పేద ప్రజల అవసరాలను తీర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకుని, ప్రజాప్రభుత్వం ఏర్పాటుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దిరెడ్డి కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి భాస్కర్‌రెడ్డి, పికెఎం ఉడా మాజి చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, వైఎస్సార్‌సిపి జిల్లా కార్యదర్శి చంద్రారెడ్డి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు అమరనాథరెడ్డి, వైఎస్సార్‌సిపి నాయకులు సుబ్రమణ్యం, రమణ, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కథలాపూర్ మండల పరిధిలో పోలీస్ నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక తనిఖీలు





**కోరుట్ల టౌన్, నవంబర్ 07 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కథలపూర్ పరిధిలోని రద్దీ ప్రాంతాలలో శుక్రవారం టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ మండలంలో గంజాయి లాంటి పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని, పోలీస్ సిబ్బంది మత్తు పదార్థాలను గుర్తించే నార్కోటిక్ జాగిలాలతో తరచు మండలం పరిధిలో ఉన్న, పాన్ షాప్, కిరాణా షాప్ లలో, బస్టాండ్ ప్రాంతాల్లో, రద్దీ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో గంజాయి రవాణా చేసినా, అమ్మినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిషేధించిన గంజాయి లాంటి మత్తు పదార్థాల సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# వడ్డే లింగాపూర్ లో హనుమాన్ ఆలయ నిర్మాణం భూమి పూజ



**రాయికల్ పట్టణం, నవంబర్ 07, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రాయికల్ లింగాపూర్ గ్రామంలో నూతనంగా హనుమద్ దేవాలయాన్ని దేవాలయానికి భూమి పూజ చేశారుఈ కార్యక్రమనికి చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగిందీ ఇట్టి కార్యక్రమంలో యాచామనేని మునిందర్ రావ్ సరళ తాజా మాజీ సర్పంచ్ పాలకుర్తి రవి గౌడ్ మధు యాదవ్ నాగుల రాజేశం అనుపురం మురళీఆదురుగట్లసత్తెన్న బద్దం లింగారెడ్డి గడ్డం రాజారెడ్డి యాచమనేని సత్యం రావ్ వేణు నాగుల రాజు మహేష్ పైడిమల్ల రవి బొర్రగాళ్ల రాజేశం బొర్రగాళ్ల గంగన్న గ్రామస్తులుపాల్గొన్నారు

# రాయికల్ ప్రగతిపాటశాలలో ఘనంగా సామూహిక వందేమాతరం గీతాలాపన



**రాయికల్ పట్టణం, నవంబర్ 07: ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం రాయికల్ పట్టణంలోని ప్రగతి విద్యాసంస్థలో సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్యార్థినులు భరతమాత వేషధారణలో హాజరై, చేతుల్లో త్రివర్ణ పతాకాలను ఊపుతూ దేశభక్తి స్ఫూర్తిని ప్రతిబింబించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ "వందేమాతరం మన జాతీయ గౌరవానికి ప్రతీక. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి, సమైక్యతా భావాలను పెంపొందిస్తాయి" అని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కరీంనగర్ ప్రాంతీయ సమన్వయ అధికారిగా డాక్టర్ ఎం సత్య ప్రకాష్

శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి కరీంనగర్ ప్రాంతీయ సమన్వయ అధికారిగా డాక్టర్ ఎం సత్య ప్రకాష్ బాధ్యతలు స్వీకరణ .



**రాయికల్ పట్టణం, నవంబర్ 07,( రిపబ్లిక్ న్యూస్)**
శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి కరీంనగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం ప్రాంతీయ సమన్వయ అధికారిగా డాక్టర్ ఎం సత్య ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ప్రాంతీయ సమన్వయ అధికారిగా పనిచేసిన డాక్టర్ వంగల శ్రీనివాస్ ఉద్యోగ విరమణ పొందినందునఈ బాధ్యతను వీరు స్వీకరించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ గారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సత్య ప్రకాష్ గారిని అభినందిస్తూ దూరవిద్య కేంద్రానికి వస్తున్నటువంటి విద్యార్థులకు అన్ని రకాలైనటువంటి వసతుల కల్పనలో ముందుండాలని వారికి తగిన విద్యను అందించాలని కోరారు. ఈ బాధ్యత చాలా నిబద్ధతతో నిర్వహించి దూరవిద్య కేంద్రాన్ని ఉన్నత స్థితిలో నిలపాలని ఇంకా కొత్త కోర్సులు సాధించేలా వీరు కృషి చేయాలని వీరి పేరులోని ప్రకాశం ఈ కేంద్రంలో కనబడాలని టిజిసి జిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నితిన్ పాఠక్ టి రాజయ్య పరీక్షల నియంత్రణ అధికారి టి శ్రీనివాస్, కే కిరణ్మయి, ఎన్ శ్రీనివాస్ అన్ని విభాగాల అధిపతులు
రాపర్తి శ్రీనివాస్ , వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తిరు కోవెల శ్రీనివాస్ డాక్టర్ రౌతు రా దా కృష్ణ డాక్టర్ పడాల తిరుపతి డాక్టర్ కందుకూరి కళాజ్యోతి డాక్టర్ బుంగ తిరుపతి డాక్టర్ మహమ్మద్ తాజుద్దీన్ డాక్టర్ ఆసంపల్లి స్వరూప రాణి డాక్టర్ కిరణ్ మై కామాద్రి, నాగరాజుబోధన బోధనేతర సిబ్బంది హాజరై డాక్టర్ ఎం సత్య ప్రకాష్ ను అభినందించారు.

# ఇటిక్యాల ప్రభుత్వం పాఠశాలలో ఘనంగా వందేమాతరం

## -తల్లీ నీకు వందనం 150 వ వార్షికోత్సవాలు...

### ........ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్...

**రాయికల్ పట్టణం, నవంబర్ 7, ( రిపబ్లిక్ న్యూస్)**
"వందే మాతరం" అనే నినాదం భారత స్వాతంత్ర్య సమరానికి ప్రాణం పోసిన నినాదంగా నిలిచిందని, ఈ పదజాలం భారతీయుల హృదయాల్లో దేశభక్తి జ్యోతి రగిలించిందని జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల ప్రభుత్వ పాఠశాలా ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అన్నారు పూర్తి గీతాన్ని ఆలపించారు ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో 150 సంవత్సరాల వందేమాతరం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వందే మాతరం" పదం బంకిమ్ చంద్ర చటర్జీ రాసిన ఆనందమఠం నవలలో 1882మొదట కనిపించిందని, మాతృభూమిని దేవతగా భావించి ఆమెకు అర్పించిన గీతమని, ఈ గీతం దేశమంతటా విస్తరించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతీయుల్లో ఏకత్వం, త్యాగం, ధైర్యం పెంచిందని, బాల గంగాధర తిలక్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్ర పాల్, అరవిందఘోష్ వంటి నేతలు ప్రతి సభలో "వందే మాతరం" నినాదాన్ని వినిపించేవారని, బ్రిటిష్ ప్రభుత్వం ఈ గీతాన్ని ప్రజలను ఉద్రేకపరిచే నినాదమని భావించి కొన్ని చోట్ల నిషేధించిందని అయినా ప్రజలు ధైర్యంగా పాడారని, 1905లో బంగాళ విభజన సమయంలో జరిగిన ఉద్యమంలో "వందే మాతరం" నినాదం ప్రధానంగా వినిపించి, ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపిందనని, ఇది క్రమంగా దేశవ్యాప్తంగా



స్వాతంత్ర్యోద్యమానికి ప్రతీకగా మారింది. పాఠశాలలు, సమావేశాలు, ఊరేగింపులలో ఈ గీతం వినిపించేదని, 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత "వందే మాతరం"ను జాతీయ గీతంగా ప్రకటించారని "వందే మాతరం" భారత స్వాతంత్ర్యోద్యమానికి హృదయధ్వని. ఇది ప్రజలలో దేశభక్తిని, ఏకతను, త్యాగస్ఫూర్తిని రగిలించి స్వాతంత్ర్యం సాధించడానికి స్ఫూర్తినిచ్చిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, ఎద్దండి రమేష్, హన్మంతరావు, జియావుద్దీన్, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతర గీతాలాపన చేసిన కోరుట్ల శ్రీనివాసులు




**కోరుట్ల టౌన్, నవంబర్ 07 (రిపబ్లిక్ న్యూస్)** గుండెల నిండా దేశభక్తితో దేహమే దేవాలయంగా భావించిన కోరుట్ల శ్రీనివాసులు వందేమాతర గీతాలాపన 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఊట్కూరి శ్రీనివాసరెడ్డి ఆదేశానుసారం కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం వద్ద కోరుట్ల శ్రీనివాసులు అంతా కలిసి సామూహికంగా వందేమాతరం గీతాలాపన చేశారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి నామం తల్లిదండ్రుల ద్వారా లభించినందుకు సంతోషిస్తూ వందేమాతర గీతాలాపన చేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని ప్రేమగా పలు విషయాలు పంచుకున్నారు. మునుముందు శ్రీనివాసుల పేరుతో నూతన సంఘాన్ని ఏర్పరచుకొని సేవా కార్యక్రమాల్లో పాల్గొందామని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల శ్రీనివాసుల సంఘం ఇన్చార్జి శ్రీరాముల శ్రీనివాస్, నీలి శ్రీనివాస్, వోద్నాల శ్రీనివాస్, బెజ్జారపు శ్రీనివాస్, జాగిలం శ్రీనివాస్, గాంధారి శ్రీనివాస్, సిరికొండ శ్రీనివాస్, చిలుక శ్రీనివాస్, ఉరుమడ్ల శ్రీనివాస్, కొక్కుల శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, బెజ్జంకి శ్రీనివాస్, పిన్నంశెట్టి శ్రీనివాస్, మండలోజీ శ్రీనివాస్, జడల శ్రీనివాస్, వెలుమల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతం 150 సంవత్సరాల సంబరాలు

## -నందిగామ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహణ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)** భారత జాతీయ గీతమైన "వందేమాతరం" ఆలపింప బడిన 150 సంవత్సరాల సందర్భంగా నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘనమైన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, సివిల్ సిబ్బంది సమక్షంలో "వందేమాతరం" గీతాన్ని సమూహంగా ఆలపించారు. భారత స్వాతంత్ర్యోద్యమానికి ప్రేరణనిచ్చిన ఈ గీతం జాతీయ చైతన్యానికి, దేశభక్తికి ప్రతీకగా నిలిచినదని అధికారులు సిబ్బందికి వివరించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రసం గిస్తూ, "వందేమాతరం గీతం భారతీయుల హృదయాలలో దేశప్రేమ జ్యోతిని వెలిగించిన మహత్తర గీతం. దీని 150వ వార్షికోత్సవం ప్రతి భారతీయు నికి గర్వించదగిన ఘట్టం" అని పేర్కొన్నారు. అలాగే జాతీయ గౌరవం, ఏకత్వం కాపాడే సంకల్పం తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమం అనంతరం దేశభక్తి నినాదాలు మార్మోగాయి. భారత జాతీయ గీత రచయిత మహాకవి బ్యాంకిమ్ చంద్ర చటర్జీ స్మృతికి ఘన నివాళులు అర్పించి, ఆయన దేశానికి అందించిన ప్రేరణాత్మక రచనను స్మరించారు.

# శ్రీ వరద రాజస్వామిదేవాలయం పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని ముక్త్యాల వెళ్ళు మెయిన్ రోడ్డులో గల శ్రీ వరదరాజస్వామి వారి దేవస్థానంలో ధర్మకర్తల పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చిన్నబాబు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మరియు చిన్నబాబు దేవస్థాన చైర్మన్ భారత లక్ష్మీ పద్మావతి ను, కొత్త పాలకమండలి సభ్యులను అభినందించి, భవిష్యత్‌లో దేవస్థాన అభివృద్ధి కార్యక్రమా లకు పూర్తి సహకారం అందిస్తా మని తెలిపారు. ఈ సందర్భంగా సంకా వెంకట్రావు, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, ఇర్రినరసింహారావు, గొట్టే నాగరాజు, పున్నా ఉపేంద్ర, కాటగాని నరసింహారావు, నకిర కంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయకులు భారత లక్ష్మీనారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షులు యాంపొంగు రాజా తదితరులు ఈ వేడుకలో పాల్గొని దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించనున్నట్లు తెలిపారు.

# జగ్గయ్యపేటలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో ప్రజా దర్బార్

## - ప్రజల అర్జీలు స్వీకరించి తక్షణ పరిష్కార చర్యలు

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను తెలుసు కున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖాధికారులతో చర్చించి, తక్షణ చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ పాల్గొని ప్రజలకు అవసరమైన సహకారం అందించేందుకు హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో ఎంపీడీవో నితిన్, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసిం హారావు, వివిధ శాఖల అధికా రులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# స్వాతంత్రోద్యమంలో ప్రేరణ మంత్రం

# వందేమాతరం




నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)
ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాల్లో వందేమాతరం తరవాత భారతదేశం నా మాతృభూమి..అంటూ ప్రతిజ్ఞ చేయించేవారు. వందేమాతరం చదివిన తరవాతనే పాఠశాల తరగతి గదులు ప్రారంభం అయ్యేవి. ఆనాటి నిబద్ధత ఇప్పుడు ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కనుమరుగయ్యింది. జగనణమన కూడా మనదేశ ఆత్మగా నిలిచింది. ఈ రెండు గీతాలకు భారతదేశంలో విడదీయరాని సంబంధం ఏర్పడింది. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతరం గీతానికి 150 వత్సరాలు. నిత్యనూతనంగా ఇప్పటికీ వందేమాతరం మార్మోగుతోంది. దేశాన్ని కట్టిపడేసే ప్రార్థనాగీతంగా ఇది ఎంతో ప్రాచుర్యం కలిగించింది. స్వాతంత్ర్య ఉద్యమ శ్లోకంగా నిలిచి నేటికీ జాతీయ గీతంగా భాసిల్లుతోంది. వందేమాతర గీతం తరవాతనే దేశవ్యాప్తంగా ఉత్తేజితం మొదలయ్యింది. బ్రిటిష్ వారిని పారదోలేందుకు ఇది ఎంతగానో తోడ్పడింది. ప్రజలను ఏకం చేయడంలో వందేమాతర గీతం నిప్పుకణికలా మండింది. ఎక్కడిక్కడ వందేమాతరం గీతాలాపనతో ప్రజలు ఉద్యమంలో దుమికారు. అందుకే ఆనాటి బ్రిటిష్ పాలకులు వందేమాతర గీతం పాడిన వారిపై దమనకాండకు తెగించారు. 1875లో కార్తిక శుక్ల నవమి, జగద్ధాత్రి పూజనాడు బంకించంద్ర ఛటర్జీ కలం నుంచి జాలువారిన వందేమాతర గీతం...స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. భారతదేశ పురాతన సాంస్కృతిక మూలాలు ఈ గీతరచనకు ప్రేరణనిచ్చాయి. సర్వ మంగళ మాంగళ్యే శివే... అంటూ సాగే దేవీమాత స్తోత్రం వందేమాతరం గీతానికి ప్రేరణగా భావిస్తారు. అందుకే కొందరు దీనిని పాడడానికి ఇప్పటికీ ఇష్టపడరు. ఇది మనదేశ దౌరభాగ్యంగా చూడాలి. మతం ముసుగులో కొందరు దీనిని తృణీకరించినా అది ప్రజల నరనరాల్లో జీర్ణించుకుపోయిన ఉత్తేజిత గీతంగా నిలిచింది. భారతదేశ చరిత్రలో మహోద్యమాలకు కళలూ పాటలూ అంతరాత్మగా నిలిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అంతెందుకు తెలంగాణ ఉద్యమంలో పాటే పరవళ్లు తొక్కపోతే ఉద్యమమే లేదు. జాతి భావోద్వేగాలను వెన్నుతట్టి స్వాతంత్ర్య కాంక్ష అనే సమష్టి కార్యాచరణ కు పురిగొల్పడంలో వందేమాతరం గీతం కీలకభూమిక పోసించింది. అందుకే భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రత్యేకమైనదిగా వందేమాతరం గీతం నిలిచింది. ఈ అమర గీతం వెలువడి 150 సంవత్సరాలైనందున ఏడాదిపాటు దేశమంతటా ఉత్సవాలు నిర్వహించాలని కేంద్రం నిశ్చయించింది. స్వాతంత్ర్య ఉద్యమానికి జవజీవాలు అందించడమే కాదు, సాంస్కృతిక జాతీయవాదానికి బీజం వేసింది. భారతదేశమంటే మట్టి కాదనీ... కర్తవ్యం, అంకితభావాలతో పునీతమైన పుణ్యతీర్థమనీ ప్రబోధించింది. మహర్షి అరవిందుడు వర్ణించినట్లు- బంకించంద్రుడు ఆధునిక భారత రుషి. ఆయన పదాలు జాతి ఆత్మను మళ్లీ మేల్కొలిపాయి. నిదురిస్తున్న జాతి తన ఆత్మబలాన్ని కనుగొనేలా జాగృతం చేయడంలో వందేమాతరం గీతం ప్రముఖ భూమిక పోషించదనడంలో సందేహం లేదు. బ్రిటిష్ పాలకుల ఇనుప ఉక్కు సంకెళ్ల కింద నలిగిపోతున్న తరుణంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం జాతికి ప్రభాత గీతమైంది. మన సంస్కృతి, నాగరికతల పట్ల గర్వాభిమానాలను రేకెత్తించే గానమైంది. అణువణువునా మాతృభూమిపై భక్తి, అనురక్తి ఉట్టిపడేలా మేల్కొలిపే రణనినాద గీతమైంది. వందేమాతరం భాషా ప్రాంతీయ భేదాలకు అతీతంగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జాతిని జాగృతం



చేసింది. బ్రిటిష్ వలస పాలకులపై ధిక్కార ప్రకటనగా ప్రజలు యావద్దేశంలో వందేమాతరం అంటూ నినదించారు. 1905లో బెంగాల్ విభజనపై నిరసన వెల్లువెత్తినప్పుడు వందేమాతరం అంతటా మార్మోగింది. దాంతో బ్రిటిష్ పాలకులు ఆ పాటను నిషేధించారు. కానీ, 1906 ఏప్రిల్ 14న బారిసాల్‌లో వేలమంది ఉద్యమకారులు ఆ నిషేధాన్ని ధిక్కరించి వందేమాతరం అంటూ ఘోషించారు. లాఠీ దెబ్బలకు రక్తమోడుతున్నా లెక్కచేయకుండా స్త్రీపురుషులు అలా ఘోషిస్తూనే ఉన్నారు. 1946లో తిరుగుబాటు చేసిన రాయల్ ఇండియన్ నేవీలోని భారతీయ నావికులు వందేమాతరం అంటూ నినదిస్తూ బ్రిటిష్ యుద్ధనౌకలపై జాతీయ పతాకను ఆవిష్కరించారు.

మొద్దునిద్రలో ఉన్నవారినైనా మేల్కొలిపే మంత్రశక్తి వందేమాతరానికి ఉందని మహాత్మాగాంధీ పేర్కొన్నారు. ఇన్నేళ్లయినా వన్నె తగ్గకుండా మనజీవితాల్లో అది పెనవేసుకుపోయింది. భారతజాతిని కలసి ఉంచే గీతంగా నిలిచింది. స్వాతంత్ర్య ఉ ద్యమంలో వెలిగిన ఈగీతాజ్యోతి ఇంకా జ్వాజ్వల్యమానంగా వెలుగుతోంది. ఇప్పుడు ఏడాది ఉత్సవాల్లో భాగంగా వందేమాతరం పూర్తిరూపంలో ప్రతిధ్వనిస్తూ యువత మనసుల్లో సాంస్కృతిక జాతీయవాదాన్ని నింపుతుందనడంలో సందేహం లేదు. వందేమాతరం కేవలం గత వైభవ స్మరణం కారాదు. మనజాతిని మేల్కొలిపే ఉజ్వల భవిష్యత్తుకు ప్రేరణగానూ తీసుకోవాలి. భారత ఆత్మను ఆవహించుకునే గీతంగా చూడాలి. ఘనమైన భారతదేశ సంస్కృతీ నాగరికతలపై మనకున్న అభిమానాలకు నిదర్శనమైన ఆ గీతస్ఫూర్తిని ఆచరణలోకి తీసుకురావడం మనందరి బాధ్యత. వందేమాతరం పారతంత్ర భారతదేశానికి తొలి మేల్కొలుపు. మొక్కవోని దీక్షను చాటిన స్వేచ్ఛా గీతమది. భారతదేశపు ఆత్మ నుంచి జనించిన ఈ గీతం అజరామజరంగా నిలుస్తుంది. తరతరాలకు ఉత్తేజమిస్తుంది. భారతీయత అనే కోణం నుంచి మన చరిత్ర, సంస్కృతి, విలువలు, సంప్రదాయాలను వీక్షించి... నిరంతరం స్ఫూర్తి పొంది... సదా కార్యాచరణలో నిమగ్నం కావాలని ప్రబోధించే దివ్య గానంగా వందేమాతరం నిరంతర స్మరణ కావాలి. పాలకులు దీన్ని ప్రేరణగా తీసుకుని భారత పునరుజ్జీవానికి అంకితం కావాలి. కేవలం గీతాలాపనతో సరిపుచ్చక భారత ఉజ్వల భవిష్యత్‌కు ప్రేరణగా తీసుకోవాలి. దేశముందు వందనం చేయడంతో పాటు, సంకల్ప సిద్ధి కోసం వందేమాతరం గీతాన్ని ఆలపించాలి. దేశీయంగా స్వయం సమృద్ధి సాంధించేందుకు నేటికీ ఇది ప్రేరణ మంత్రంగా నిలవాలని ఆశిద్దాం.

## వ్యోమగామి శిక్షణకు నిడదవోలు యువతి

### 2029లో అంతరిక్ష యాత్రకు సిద్ధమవుతున్న కైవల్య -ఫ్లోరిడాలో నాలుగేళ్ల పాటు కొనసాగనున్న శిక్షణ

అమరావతి, నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)
ఏపీకి చెందిన ఓ యువతి అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. అంతరిక్షంలోకి అడుగుపెట్టే తన కలను సాకారం చేసుకునే దిశగా కీలక మైలురాయిని దాటింది. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన కుంచల కైవల్య రెడ్డి, అమెరికాలో నిర్వహించే ప్రతిష్ఠాత్మక వ్యోమగామి శిక్షణకు ఎంపికైంది. ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' ఆధ్వర్యంలో జరిగే ఈ శిక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా 36 దేశాల నుంచి వేలాది మంది పోటీ పడగా, కేవలం 150 మంది మాత్రమే అర్హత సాధించారు. వారిలో కైవల్య రెడ్డి ఒకరిగా నిలవడం విశేషం. ఈ శిక్షణ నాలుగేళ్ల పాటు కొనసాగనుంది. దీనిని విజయవంతంగా పూర్తి చేసిన వారు 2029లో అంతరిక్ష యాత్రకు వెళ్లనున్నారు. ఈ యాత్రలో భాగంగా వ్యోమగాములు భూమి నుంచి 300 కిలోమీటర్ల ఎత్తులో కక్ష్యలో పరిభ్రమించనున్నారు. మొత్తం 5 గంటల పాటు సాగే ఈ మిషన్‌లో



సుమారు 3 గంటల పాటు జీరో గ్రావిటీలో గడుపుతారు. కైవల్యకు నాసా మాజీ వ్యోమగామి, 224 రోజులు అంతరిక్షంలో గడిపిన విలియం మెక్‌ఆర్థర్, బ్రెజిల్ తొలి వ్యోమగామి మార్కోస్ పోంటెస్ వంటి ప్రముఖ నిపుణులు శిక్షణ ఇవ్వనున్నారు. కైవల్య రెడ్డి తండ్రి కుంచాల శ్రీనివాసరెడ్డి, నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆమె తల్లి విజయలక్ష్మి గృహిణి. తనకు చిన్నప్పటి నుంచే అంతరిక్షం, ఖగోళ శాస్త్రంపై ఆసక్తి ఉండేదని కైవల్య తెలిపింది. భవిష్యత్తులో జర్మనీలో ఆస్ట్రోఫిజిక్స్ చదివి ఖగోళ శాస్త్రవేత్త కావాలన్నదే తన లక్ష్యమని పేర్కొంది. 17 ఏళ్లకే ఈ ఘనత సాధించిన కైవల్య, గతంలోనూ తన ప్రతిభను చాటుకుంది. 2023లో నాసా ఆధ్వర్యంలో జరిగిన 'అంతర్జాతీయ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాం' కు కూడా ఎంపికైంది. ఆ కార్యక్రమంలో భాగంగా ఆమె అమెరికాలోని అలబామాలో 15 రోజుల పాటు శిక్షణ పొందింది. సైన్స్ పట్ల ఆమెకున్న ఆసక్తి, పట్టుదలే ఈ అరుదైన అవకాశాలను అందిస్తున్నాయని పలువురు అభినందిస్తున్నారు.

## రష్యాలో భారతీయ విద్యార్థి అనుమానాస్పద మృతి

లక్ష్మణ్‌గఢ్, **నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)** పాలు కొనడానికి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమయ్యాడు. 19 రోజుల తర్వాత అతని మృతదేహం ఓ నదిలో దొరికింది. రాజస్థాన్‌లోని లక్ష్మణ్‌గఢ్ పరిధిలోని కఫన్‌వాడ గ్రామానికి చెందిన అజిత్ సింగ్ చౌధరి అనే యువకుడు.. రష్యాలోని బష్కిర్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదువుతున్నాడు. యూఫా నగరంలో ఉంటున్న అతడు అక్టోబర్ 19న ఉదయం 11 గంటల సమయంలో పాలు కొనుగోలు చేయడానికి వెళ్తున్నానని చెప్పి హాస్టల్ నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి రాలేదు. దీంతో అదృశ్యమైన అతని గురించి పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం అతని మృతదేహం వైట్ రివర్ డ్యామ్‌లో లభించింది. అయితే దీనిపై రష్యాలోని ఇండియన్ ఎంబసీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. కానీ అతని మృతికి సంబంధించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. 19 రోజుల క్రితమే నది ఒడ్డున అతని దుస్తులు, మొబైల్ ఫోన్, బూట్లు లభించాయని విదేశాంగ శాఖ మాజీ మంత్రి జితేంద్ర సింగ్ అల్వార్ వెల్లడించారు. అనుమానాస్పద పరిస్థితుల్లో యువకుడితో ఏదో అసహ్యకరమైన ఘటన జరిగిందని ఎక్స్ వేదికగా ఆయన ఆరోపించారు. ఎన్నో ఆశలతో అతని కుటుంబ సభ్యులు వైద్యవిద్యను అభ్యసించేందుకు 2023లో రష్యాకు పంపించారు. అయితే అతని మృతదేహం నదిలో లభించిందని ఈ రోజు వచ్చిన వార్త దిగ్భ్రాంతి కలిగించిందని పేర్కొన్నారు.

................

## శబరిమలకు ప్రత్యేక రైళ్లు..

హైదరాబాద్, **నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్):** అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం శబరిమలకు ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేసింది. శుక్రవారం నుంచి (నవంబర్ 7) జనవరి వరకు 60 ప్రత్యేక రైళ్లను తిప్పనుంది. చర్లపల్లి, మచిలీపట్నం, నర్సాపూర్ నుంచి శబరిమల సమీప స్టేషన్ల వరకు నడుపుతుంది. శుక్రవారం నుంచి ఈ రైళ్లకు సంబంధించిన టికెట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉంది. చర్లపల్లి నుంచి కొల్లాం (రైలు నంబర్ 07107)– నవంబర్ 17, 24 తేదీల్లో, డిసెంబర్ 1, 8, 15, 22, 29 తేదీల్లో, జనవరి 5, 12, 19 తేదీల్లో చర్లపల్లి నుంచి బయల్దేరుతాయి. ఇవి మరుసటి రోజు కొల్లాం చేరుకుంటాయి. మొత్తం 10 రైళ్లను అందుబాటులో ఉంచారు. ఇవి పగిడిపల్లి, గుంటూరు, గూడూరు, రేణిగుంటలో ఆగుతాయి. కొల్లాం నుంచి చర్లపల్లి (రైలు నంబర్ 07108)– నవంబర్ 19, 26 తేదీల్లో, డిసెంబర్ 3, 10, 17, 24, 31 తేదీల్లో, జనవరి 7, 14, 21 తేదీల్లో కొల్లా నుంచి బయల్దేరుతాయి. మరుసటి రోజు చర్లపల్లి చేరుకుంటాయి. ఈ రైళ్లు రేణిగుంట, గూడూరు, గుంటూరు, పగిడిపల్లి మీదుగా వస్తాయి.

## జగన్ స్ట్రాటజీఅదే..?

## వెయిట్ చేయాల్సిందే !



అమరావతి,నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)
వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ తనదైన ఆలోచనతోనే ముందుకు సాగుతారు. ఆయన పార్టీని గత పదిహేనేళ్ళుగా ఒంటి చేతుల మీదుగానే నడుపుతున్నారు. ఆయన పార్టీని ఒకసారి బంపర్ విక్టరీతో గెలిపించి అధికారంలోకి తెచ్చారు. రెండు సార్లు ఓడింది. అయితే 2011 నుంచి ఎన్నికల యుద్ధంలో పాల్గొన్న అనుభవం వైసీపీకి ఉంది. అలాగే జనం నాడి ఏమిటో కూడా ఆ పార్టీ పెద్దలకు తెలుసు. అయితే 2024 ఎన్నికల్లో మాత్రం అతి విశ్వాసం కొంప ముంచింది అన్న విశ్లేషణలు ఉన్నాయి. ఈసారి అలాంటి పొరపాట్లు జరగకుండా వైసీపీ పెద్దలు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వైసీపీ అధినేత జగన్ అపుడపుడు మాత్రమే జనంలోకి వస్తున్నారు. అది కూడా నెల రోజులకు ఒకసారి వచ్చి పరామర్శల పేరుతో జనంలోకి వెళు_న్నారు. ఆ సమయంలో జన సందోహం బాగా కనిపిస్తోంది. ఇది వైసీపీని ఉత్సాహంతో ఉంచడానికి ప్రత్యర్థులకు ఝలక్ ఇవ్వడానికి జగన్ మార్క్ వ్యూహంగా ఉంది అని అంటున్నారు. వైసీపీకి స్ట్రాంగ్ బేస్ ఉంది సుమా అని చెప్పడం అన్న మాట. తాను ఇలా అపుడపుడు వస్తేనే ఈ పరిస్థితి ఉంటే ఇక పూర్తిగా ఫీల్డ్ లోకి దిగితే రాజకీయ తమాషా వేరే లెవెల్ అన్నది కూడా కూటమి పెద్దలకు సంకేతం ఇవ్వడానికే జగన్ ఇలా చేస్తున్నారు అని అంటున్నారు. పల్స్ అందుతోందా : జగన్ జనంలోకి వెళ్ళినపుడు జనం పల్స్ ఏమిటి అన్నది కూడా మెల్లగా అంచనా వేస్తున్నారు అని అంటున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికరంలోకి వచ్చిన తొలి ఆరు నెలలు జగన్ బయటకు రాలేదు, ఆ తరువాత ఆయన మెల్లగా పరామర్శలు పలకరింపులు మొదలెట్టారు. అయితే కూటమి భారీ మెజారిటీతో రావడం జనాలలో ఆశలు ఆ ప్రభుత్వం మీద పెద్ద ఎత్తున ఉండడంతో తొందరపడి జనంలోకి వెళ్తే అభాసు అవుతుందని ఆలోచించే ఆయన తెర వెనకన ఉన్నారు అని అంటున్నారు. జగన్ ఎక్కడ అని మీడియా రాసినా సోషల్ మీడియా విమర్శలు చేసినా కూటమి నుంచి భారీ సెటైర్లు పడినా జగన్ స్ట్రాటజీ మేరకే ఇదంతా జరుగుతోంది అని అంటున్నారు. తాను ఎపుడు రావాలో పక్కాగా తెలుసు కాబట్టే జగన్ తొందర పడడం లేదు అని అంటున్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో రణనినాదంగా వందేమాతరం

### ప్రతి ఒక్కరూ వందేమాతరం గీతాన్ని ఆలపించాలి

### జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచన



అమరావతి,**నవంబర్, 7,(రిపబ్లిక్ న్యూస్)** భారత స్వాతంత్ర్య సంగ్రామంలో యావత్ దేశాన్ని ఏకతాటిపై నడిపించిన 'వందేమాతరం' గేయం స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ చారిత్రక గేయం రచించి శుక్రవారంతో 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ దీనిని ఆలపించాలని ఆయన పిలుపునిచ్చారు. బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం, కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు స్వాతంత్ర్య పోరాటంలో ఒక రణనినాదంలా పనిచేసిందని పవన్ కొనియాడారు. సమరయోధులకు మనోబలాన్ని, దేశ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తిని అందించిందని గుర్తుచేశారు. ఈ గేయం ప్రాముఖ్యతను, దాని ఘన చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒకే సమయంలో ఈ గేయాన్ని ఆలపించాలని నిర్ణయించిందని ఆయన వివరించారు. "శుక్రవారం ఉదయం 10 గంటలకు మనమందరం వందేమాతరం గేయాన్ని ఆలపిద్దాం. మన స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని సజీవంగా నిలుపుకుందాం" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.